
తీన్మార్
తెలుగు దినపత్రిక


## పని హక్కుకు కొత్త ఊపిరి పోస్తారా?

పనిహక్కును మరింతగా పటిష్ఠం చేయవలసిన అవసరం లేదూ? జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (నరెగా) లబ్ధిదారులు దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది ఉన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్ వారికి ఒక జీవన్మరణ సమస్య అయ్యే అవకాశమున్నది.పని ప్రదేశంలో కార్మికుల హాజరు కోసం కేంద్రం తీసుకువచ్చిన 'నేషనల్ మానిటరింగ్ మొబైల్ అప్లికేషన్' (ఎన్ఎంఎంఎస్) పద్ధతి, కార్మికుల ఆధార్ అథెంటికేషన్ లాంటి మార్పులు ఇప్పటికే గ్రామీణ పేదలను పెద్ద ఎత్తున ఉపాధి హామీకి దూరం చేస్తున్నాయి. కొత్త బడ్జెట్‌లో ఈ పథకానికి కేటాయింపులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వ ధోరణిని సూచించబోతున్నాయి. అసలు విషయంలోకి వెళ్లే ముందు మన దేశంలో 'పని హక్కు' అనే భావన, పని హక్కు కల్పిస్తామన్న వాగ్దానంతో ముందుకొచ్చిన ఉపాధి హామీ చట్టం గురించి కొన్ని మౌలిక అంశాలను గుర్తుచేసుకుందాం.పనికి సంబంధించిన అన్ని వ్యవహారాలలో వివక్ష లేకుండా ఉండడం, బలవంతపు పని నిషేధం, న్యాయమైన, అనుకూలమైన పని పరిస్థితులు, ట్రేడ్ యూనియన్ సంబంధిత హక్కులు, న్యాయమైన వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, సమాన విలువ కలిగిన పనికి సమాన వేతనం తదితర అంశాలు పని హక్కులో నిబిడీకృతంగా ఉన్నాయి. భారత రాజ్యాంగం 'పని హక్కు'ని ప్రాథమిక హక్కుగా గుర్తించలేదు. అయితే ఓల్గా టెల్లిస్ %ఎ% ఓర్స్ వర్సెస్ బాంబే మునిసిపల్ కార్పొరేషన్ %ఎ% అదర్స్ కేసులో పని హక్కును జీవించే హక్కులో అంతర్భాగమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.పని హక్కుకు దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆమోదం తెలుపటంతో ఆ హక్కును సంపూర్ణంగా సాకారం చేయాలనే డిమాండ్ వామపక్ష పార్టీలు, పౌరసమాజం నుంచి ఊపందుకున్నది. తాను అధికారంలోకి వస్తే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువస్తానని కాంగ్రెస్ పార్టీ 2004 ప్రారంభంలో వాగ్దానం చేసింది. 2004 సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్ సారథ్యంలో ఏర్పడిన నేతృత్వంలోని యూపీఏ కూటమి అధికారంలోకి వచ్చింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వానికి విధాన నిర్ణయాలలో తోడ్పడేందుకై సోనియా గాంధీ చైర్ పర్సన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారిణి అరుణా రాయ్, ప్రజా ఆర్థికవేత్తగా పేరుపడిన 'జీన్‌డ్రేజ్' తదితరులతో 'జాతీయ సలహా మండలి' ఏర్పడింది. 2004 ఆగస్టులో ఈ సలహామండలి కేంద్ర ప్రభుత్వానికి 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' ముసాయిదాను నివేదించింది. అయితే మన్మోహన్ ప్రభుత్వం ఆ ముసాయిదాను యథాతథంగా కాకుండా అనేక మార్పులు చేర్పులతో ఆమోదించింది. దానికనుగుణంగా యూపీఏ ప్రభుత్వం 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ బిల్లు– 2004'ను 2004 డిసెంబర్ 21న పార్లమెంటులో ప్రవేశపెట్టింది. భాగస్వామ్య వామపక్ష పార్టీల ఒత్తిడితో ఆ బిల్లును గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించారు. కొన్ని సానుకూల మార్పులతో అంతిమంగా ఆ బిల్లును 2005 ఆగస్టు 23న లోక్‌సభలో ఆమోదించారు. దేశ వ్యాప్తంగా, బాగా వెనుకబడిన 300 జిల్లాలలో గ్రామీణ ఉపాధి హామీ పనులు 2006లో ప్రారంభమయ్యాయి. 2008 నాటికి ఆ చట్టం అమలు దేశంలోని అన్ని గ్రామీణ జిల్లాలకూ విస్తరించింది. 2009లో చట్టం పేరు మార్చి 'మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం'గా పునఃనామకరణం చేశారు. 'జాతీయగ్రామీణ ఉపాధి హామీ చట్టం–2005' ప్రకారం నమోదు చేసుకున్న గ్రామీణ కుటుంబాలకు సాలీనా కనీసం 100 రోజులు పని కల్పించాలి. వ్రాతపూర్వకంగా పని కోరుకున్న కార్మికులకు, దరఖాస్తు చేసుకున్న 15 రోజులలోగా పని కల్పించాలి. ఒకవేళ పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. ఈ విధంగా ఉపాధి కల్పిస్తామనే హామీ భారతదేశ దేశ పౌరులకు ప్రప్రథమంగా పరిమితంగానైనా లభించింది. అలానే పని పూర్తి చేసిన 15 రోజుల లోపు వేతనాలు చెల్లించాలి. లేని పక్షంలో ఆలస్యపు పరిహారం ఇవ్వాలి. స్త్రీ పురుషులకు సమాన వేతనాలు చెల్లించాలి పథకం క్రింద పనుల ఎంపిక నిర్ణయం స్థానికంగా గ్రామ సభలు తీసుకుంటాయి. ఇవన్నీ గ్రామణ ఉపాధి హామీ చట్టంలోని ప్రశంసనీయమైన సుగుణాలు. అయితే ఆ చట్టంలో కొన్ని పరిమితులు ఉన్నాయి. ఆ పరిమితుల వల్ల ఆ చట్టం పనిహక్కుకు ఐక్యరాజ్యసమితి ఇచ్చిన సమగ్ర నిర్వచన స్ఫూర్తిని అందుకోలేకపోయిందని అర్థమవుతుంది. చట్టాన్ని కేవలం గ్రామీణ ప్రాంత కుటుంబాలకే పరిమితం చేయడమే అందుకొక ఉదాహరణ. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఒక ఏడాదిలో కేవలం 100 రోజుల పనికి మాత్రమే హామీ ఇవ్వడం వలన పని హక్కు కల్పన పాక్షికమే అయింది. వేతనాలను నిర్ణయించడంలో కూడా ఉపాధి హామీ చట్టం ఐక్యరాజ్యసమితి 'పని హక్కు' స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. దేశంలో ఉపాధి హామీ వేతనాలు దేశ స్వాతంత్ర్యం అనంతరం సామాజిక మార్పు లక్ష్యంగా వచ్చిన 'కనీస వేతనాల చట్టం– 1948' కింద నోటిఫై అయిన వేతనాల కంటే కనీసం 30 నుంచి 40 శాతం తక్కువగా ఉన్నాయి. కనీస వేతనాల చట్ట ఉల్లంఘన భారత రాజ్యాంగం పౌరులకు వాగ్దానం చేసిన 'జీవించే హక్కును' నిరాకరించడమే కాదూ? పలు సందర్భాలలో కోర్టులు ఈ విషయాన్ని తప్పుపట్టినా కార్మికులకు న్యాయం జరగడం లేదు. ఇన్ని పరిమితుల మధ్య కూడా వ్యవసాయ వేతనాలు పెంపు, కులాల అంతరాల తగ్గింపు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం, గ్రామాల్లో సుస్థిర వనరుల కల్పనలో ఉపాధి హామీ చట్టం కీలకపాత్ర పోషించింది. దళితుల, ఆదివాసీల భూముల అభివృద్ధి పనులు ఈ చట్టం అమలు వల్ల సాధ్యమయ్యాయని పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఉపాధి హామీ పథకం దుర్భర దారిద్ర్యంలోకి జారిపోకుండా 32 శాతం మంది పేదలను ఆదుకున్నదని, 45 శాతం మహిళలు పేదరికం నుంచి బయట పడ్డారని 'నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎకనామిక్ రీసెర్చ్' సంస్థ నిర్ధారించింది. ప్రస్తుతం 'ఉపాధి హామీ చట్టం' ప్రపంచంలో అతి పెద్ద ఉపాధి కల్పన కార్యక్రమం అని ప్రపంచ బ్యాంకు అభివర్ణించింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని లోపాలూ, పరిమితులు పక్కన పెడితే నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక పథకం ప్రకారం చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పలు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పథకం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతుంది. దాదాపు 90శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తే 10శాతం నిధులు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతుంది. సమస్యేమిటంటే కేంద్రం ఈ ఉపాధి కల్పన కార్యక్రమానికి అవసరమైన నిధులు కేటాయించడం లేదు. 2022–23 సంవత్సరానికి 2.4 లక్షల కోట్లు అవసరమయితే కేంద్రం కనీసం లక్ష కోట్లు కూడా కేటాయించలేదు. ఇలా అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడంతో గ్రామీణ పేదలకు పని దొరకకుండా పోతున్నది. పని నిరాకరించిన పక్షంలో చెల్లించాల్సిన నిరుద్యోగ భృతి ఊసే లేదు.

# సొంత ఊరిపై చెరగని ముద్ర.... సుమధుర ఫౌండేషన్



- పిల్లల భవిష్యత్ లక్ష్యం - తండ్రి జ్ఞాపకమే సంకల్పించిన సేవా
- సుమధుర ఫౌండేషన్ అధినేత గుండా మధుసూదన్
- కార్పొరేట్ బడులు దీటుగా ప్రభుత్వ పాఠశాల
- గుండా సత్తయ్య స్మారక ప్రాథమికోన్నత పాఠశాల గా నామకరణం
- లోటు లేని వసతులు..... - పిల్లల కలలకి...... ఇస్కిల్ల తొలి మెట్టు
- నూతన అంగులాలతో ముస్తాబైన పాఠశాల భవనం
- ప్రారంభించిన మంత్రి జగదీష్ రెడ్డి - హాజరైన ఎమ్మెల్యే లు చిరుమర్తి, పైళ్ళ



**భువనగిరి జిల్లా బ్యూరో చీఫ్(తీన్మార్ న్యూస్):** జీవితంలో ఎంత ఎత్తు ఎదిగినా... ఒదిగి ఉండాలి. పుట్టిన ఊరు... కన్నతల్లిని మరచిపోవద్దు. మన పెద్దలు కన్నతల్లితో సమానమైన సొంత గ్రామంతో అనుబంధం పేగు బంధం లాంటిది. అలాంటి సొంత ఊరిపై తనకు ఉన్న మమకారంతో ఓ వ్యాపారవేత్త ధనార్జనే ముఖ్యం కాదు.... సొంత గ్రామ అభివృద్ధి లక్ష్యంగా భావించారు. ఏకంగా రెండు కోట్ల రూపాయలతో కార్పొరేట్ తరహా అధునాతన వసతులతో ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించారు. సర్కారు బడికి హైటెక్ హంగులాలతో తీర్చి దిద్దినది ఎవరు.....? అక్కడి పాఠశాల కార్పొరేట్ బడులు దీటుగా ఉంది...ఆ స్కూల్ ఎక్కడో తెలుసుకోవాలంటే..

**పరిచయం**




యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఇస్కిల్ల గ్రామానికి చెందిన గుండా మధుసూదన్ గుప్తా....బెంగళూరు, హైదరాబాద్ హైటెక్ నగరాల్లో బిల్డర్‌గా పేరొందారు. సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగిన మధుసూదన్ గుప్తా 'సుమధుర ఫౌండేషన్'ను కూడా ఏర్పాటు చేశారు. విద్య కోసం తాను పడిన అష్ట కష్టాలు మరిచిపోలేదు. తన చిన్న వయస్సులో తినడానికి తిండి లేక ఒకానొక సమయంలో పూట పస్తులు ఉన్న రోజులు గుర్తుకొచ్చాయి.




తాను చదువుకునే కాలంలో అనుభవించిన పరిస్థితులు, తన తండ్రి కష్టం, ఊరికే పోకుండా ఎలా నిదర్శనంగా నిలిచిం ది. అలాంటి పరిస్థితి నా గ్రామంలో ఎవరికి రావద్దని, మారుమూల ప్రాంతంలోని తన గ్రామానికి చెందిన విద్యార్థులు అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చింది.... దీంతో మధుసూదన్ గుప్తా తాను ఏర్పాటు చేసిన సుమధుర ఫౌండేషన్ ద్వారా పాఠశాల అభివృద్ధికి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. విద్య ప్రతి విద్యార్థి హక్కు అనే నినాదంతో గ్రామంలో విద్యా సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలో సదుపాయాల కల్పనకు తన ఫౌండేషన్ ద్వారా పాఠశాల అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన వసతులు కల్పించారు. విశాలమైన 14 తరగతి గదులతో పాటు కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ, డైనింగ్ హాల్, రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు, వంట గదులను నిర్మించారు. 3 లక్షల రూపాయలతో డిజిటల్ తరగతి గది, విద్యార్థుల ఆహ్లాదం కోసం గ్రీన్ బోర్డులు ప్రత్యేక గ్రీనరీతోపాటు క్రీడా సామగ్రి, లైబ్రరీలో రూ.50వేలు విలువైన పుస్తకాలు, ప్రొజెక్టర్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వంటి సదుపాయాలు కల్పించారు. 1100 చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన సౌకర్యాలతో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని నిర్మించారు.




రెండు కోట్ల రూపాయలతో సుమధుర ఫౌండేషన్ చైర్మన్ మధుసూదన్ గుప్తా ఇస్కిల్ల సర్కారు బడికి హైటెక్ హంగులను అద్దారు. దీంతో పాటు విద్యార్థులకు అవసరమైన సామాజిక చేయూతను కూడా అందించారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు కూడా పంపిణీ చేశారు. యువత అభ్యున్నతి కోసం యూట్యూబ్, బేసిక్ కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణను ఏర్పాటు చేశారు. ఇక హైటెక్ హంగులను అద్దిన ఈ సర్కారు బడిని నేడు మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించారు. పథకాలకు ఎన్నారైలు, వ్యాపారవేత్తలు చేయూతనివ్వడం ద్వారా అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని అన్నారు.



**పుట్టిన ఊరి కోసం ఎంత సేవ చేసినా తక్కువే**




ఇస్కిల్లలో పూర్తి స్థాయిలో ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించటం ద్వారా పుట్టిపెరిగిన గ్రామంలో సేవ చేయాలనే నా కల సాకారమైందని సుమధుర ఫౌండేషన్ చైర్మన్ మధుసూదన్ గుప్తా అన్నారు. పుట్టిన ఊరు కన్నతల్లితో సమానం.. పుట్టిన ఊరి అభివృద్ధి కోసం ఎంత చేసినా తక్కువేనని ఆయన అన్నారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలన్నదే నా లక్ష్యమని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఈ పాఠశాల వారధిగా నిలుస్తుందని మధుసూదన్ గుప్తా ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని చెప్పారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలతో మరికొందరు ఎన్నారైలు, వ్యాపారవేత్తలు ముందుకు వస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయి.



రామన్నపేట మండలం, ఇస్కిల్ల గ్రామంలో సుమధుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన పాఠశాల భవనంను జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి లు హాజరైనారు.

సభ ప్రారంభం కాగానే పాఠశాల ప్రారంభకులు జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి ను, ఎమ్మెల్యే లు చిరుమర్తి లింగయ్య, పైళ్ళ శేఖర్ రెడ్డిలను శాలువాతో సన్మానించారు. వీరి సన్మానం అనంతరం చిన్నారులు, నృత్యాలు, ఆట పాటలతో, డ్యాన్సులతో, కొలహారంగ నిర్వహించారు. ఈ ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్ శిక్షణా , కంప్యూటర్ శిక్షణా పొందిన వారికి సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు. అనంతరం అతిథులు మాటాడుతూ సొంత ఊరిపై మమకారం పెంచుకుని, ఏదో ఒక సేవ చేయాలనే సంకల్పం తో ఏమీ చేస్తే బాగుంటది అనే ఆలోచనలో విద్య వ్యవస్థ మీద దృష్టి సారించి పిల్లల భవిష్యత్ ను తన పిల్లల భవిష్యత్ గా భావించి, శిధిలావస్థకు చేరిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పరిస్థితి చూసి, ఏ రాత మారాలన్న కావల్సింది విద్య నే అనే భావనతో రెండు కోట్ల రూపాయల వ్యయంతో అదునాతన వసతులతో పాఠశాల నిర్మించడం గొప్పగా గర్వించదగ్గ విషయం అని, ఇలాంటి సేవ బావన రావడం అద్భుతమని కొనియాడారు. ఉన్న ఊరిలో సేవ చేస్తూ గ్రామంలోని ప్రజల, చుట్టూ పక్కల గ్రామాల ప్రజల మన్ననలు పొందాలని, ఇలాంటి సేవ హృదయ గుణం ఉన్న వ్యక్తి నిండు నూరేళ్ళు అయూ ఆరోగ్యాలతో కుటుంబం చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేసి, ఊరికి






ఇంత సేవ చేసిన గుండా మధుసూదన్ ను వేదికపై సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఎంపిడిఓ జలెందర్ రెడ్డి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్మోహన్, సర్పంచ్ బందెల యాదయ్య, ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సోలిపురం స్వరూప, ఉప సర్పంచ్ కాకులారపు యాదిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాస్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకన్న, టిఎ లు, ప్రవీణ్, అశోక్, సుచరిత, హరికృష్ణ, సంపత్, ఐకెపి ఏపిఎం రాంప్రసాద్, సీసిలు, సిబ్బంది, అంగన్వాడి టీచర్ లు, ఆశా కార్యకర్తలు, వివిధ పార్టీల మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ యూనివర్సిటీ సమస్యలు పట్టించుకొని ప్రభుత్వానికి బుద్ధి చెప్తాము

**17వ రోజుకు చేరుకున్న విద్యార్థులు నిరాహార దీక్ష**



హన్మకొండ కేయు, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలో పి.హెచ్.డి కేటగిరి-2 అడ్మిషన్ లలో అవినీతి అక్రమాలపై జరిగాయని న్యాయ విచారణ జరిపించాలని విద్యార్థులు, విధ్యార్థి సంఘాల నాయకులు శాంతియుతంగా నిరసన చేస్తుంటే యూనివర్సిటీ వి.సి రమేష్, రిజిస్ట్రార్ రిటైర్డ్ ప్రో.శ్రీనివాసరావు లు కుట్రలు చేసి హన్మకొండ సి.పి మరియు టాస్క్ పోర్స్ పోలీసుల చేత కొట్టించడాన్ని నిరసిస్తూ వి.సి రమేష్, రిజిస్ట్రార్ రిటైర్డ్ ప్రో.శ్రీనివాస రావులను భర్తరఫ్ చేయాలని యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో దీక్షలు 17వ రోజు చేరుకున్నాయి. ఈ దీక్షలను కేయూ జాక్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.మంద వీరస్వామి విద్యార్థులకు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలను పట్టించుకోవడంలేదని నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని ముఖ్యంగా విద్యార్థుల సమస్యలు పట్టనట్లు వ్యవహరిస్తుందని విద్యార్థి సమస్యలు ఎక్కడికక్కడే మిగిలిపోయాయని పిహెచ్డి కేటగిరి-2 అడ్మిషన్ లలో అవినీతి అక్రమాలు జరిగాయని మొత్తం సీట్లు ప్రభుత్వ లెక్చరర్ లకు అమ్ముకున్నారని దుయ్యబట్టారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జి చేత కమిటీ వేసి న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసుల దాడిలో గాయపడిన విద్యార్థులు మాచర్ల రాంబాబు, అంకిళ్ల శంకర్,అంబాల కిరణ్, అరగంటే నాగరాజు,మట్టెడ కుమార్ జాక్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్ జాక్ నాయకులు మేడ రంజిత్, వెంకట్ రెడ్డి, విజయ్ కన్నా, బొట్ల మనోహర్, ఎం.డి పాషా, కాయిత నాగరాజు, మచ్చ పవన్ కళ్యాణ్, నిమ్మల రాజేష్, టి.రమేష్, భార్గవ్, జగన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వర,సంగమేశ్వర ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తారు

**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**






జోగిపేట, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): సంగారెడ్డి జిల్లా జోగిపేటలో సింగూరు ప్రాజెక్టుకు కుడి, ఎడమలైన బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎప్పుడు పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు చిత్తశద్ధిలేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో శుక్రవారం బహుజన శక్తి ప్రదర్శన సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేసీఆర్ పదేళ్ల అధికారంలో ఉండి బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సాగునీరు అందక వేలాది మంది ప్రజలు వలసలు వెళ్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓట్ల కోసమే హడావుడిగా ప్రాజెక్టులకు శిలాఫలకాలు వేశారని విమర్శించారు. గోదావరి జలాలను తన ఫామ్ హౌస్ కు మళ్ళించడం కోసం కేసీఅర్ కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్మించుకున్నారు కానీ నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్, సంగారెడ్డి ప్రాంతాలకు సాగునీరు అందించే బసవేశ్వర, సంగమేశ్వర పూర్తి చేయలేదన్నారు. దళిత ఉద్యోగులకు ప్రమోషన్స్ ఇవ్వడంలో ప్రభుత్వం వివక్ష చూపుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడింది బహుజనులు అయితే అధికారం దక్కింది మాత్రం కల్వకుంట్ల కుటుంబానికేనన్నారు. అందోల్ నియోజవర్గంలో కనీసం రోడ్లు, విద్య,వైద్య సదుపాయాలు సక్రమంగా లేవని విమర్శించారు. జర్నలిస్టునని చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నా స్పందించడం లేదన్నారు.జనాభాలో మెజారిటీ ప్రజలకు రాజ్యాధికారం దక్కడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జోగిపేటలో నిర్వహించిన భారీ ర్యాలీకి వేలాది మంది తరలివచ్చారు. ఈ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం నాయిని ఈశ్వర్, జిల్లా ఇంచార్జీలు ప్రేమ్ కుమార్, మోహన్, జిల్లా అధ్యక్షులు నటరాజ్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్ గౌడ్, అసెంబ్లీ ఇంచార్జ్ ముప్పారపు ప్రకాష్, ఈశ్వర్, జనార్దన్, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల గృహాల కరెంటు బిల్లు సబ్సిడీ

- ఖచ్చితంగా అమలు చేయాలి
- పాలడుగు నాగార్జున డిమాండ్
- ఈనెల 25న విద్యుత్తు ఏఈ కార్యాలయాల ముందు ధర్నాలు జయప్రదం చేయండి
-100 యూనిట్లు ఉచిత కరెంట్ కై దళిత కుటుంబాల దరఖాస్తులు



నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): నిరుపేద దళితులకు జీవో నెంబర్ 342 ప్రకారంగా 100 యూనిట్ల ఉచిత విద్యుత్తు గృహ అవసరాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రిసిటీ ఏఈ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి దరఖాస్తులు ఇవ్వనున్నట్లు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. ఈరోజు కెవిపిఎస్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని పెద్ద బండలో దళితులు చేత దరఖాస్తులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ధనికులకు ఉద్యోగులకు ధనవంతులకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు వృత్తిదారులకు ఉచిత విద్యుత్తు ఇస్తూ భూమిలేని నిరుపేద దళితులకు గృహ అవసరాలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 100 అయినట్లు జీవో నెంబర్ 342 ప్రకారం ఇవ్వాల్సి ఉండగా ఎక్కడ అమలు కావడం లేదని ప్రతి దళిత అర్హత గల కుటుంబం కులం సర్టిఫికెట్ ఆధార్ కార్డు విద్యుత్ కనెక్షన్ జిరాక్స్ పత్రాలతో ఏఈ కార్యాలయాల ముందు ధర్నాలకు హాజరై దరఖాస్తుల సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గారే నరసింహ, జిల్లా నాయకులు కోట సైదులు, రత్నం యాదయ్య, దాసరి ఆనంద్, దూలపల్లి గిరి, చింత ఎల్లయ్య, బచ్చలకూరి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల పరిరక్షణకై కదలి రావాలి

**- అక్టోబర్ 5న చలో ఢిల్లీ పిలుపునిచ్చిన మల్లు లక్ష్మి**




నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): మహిళా కుల పరిరక్షణకై అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) అక్టోబర్ 5 న ఢిల్లీలో నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని మహిళా లోకానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్ లో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మహిళలపై ఆకృత్యాలు ఎక్కువ అయ్యాయని, మహిళా హక్కులు కాలరాయపడుతున్నాయని వారన్నారు. మహిళలపై రోజురోజుకు హింస,లైంగిక దాడులు, అత్యాచారాలు తీవ్రతరమైపోతున్నాయని భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా మహిళల రక్షణకై మార్పు రాలేదన్నారు. పార్లమెంటు వేదికగా మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు రూపొందిస్తున్నా ఆచరణలో ప్రభుత్వాలు సరిగ్గా అమలు చేయడం లేదన్నారు. దేశంలో మహిళలపై ఒక పెద్ద సంఘటన జరిగినప్పుడల్లా ప్రభుత్వాలు మేలుకొని ఒక చట్టాన్ని రూపొందించి వదిలేస్తున్నాయన్నారు. బేటి బచావో బేటి పడావో అని చెప్తున్న బిజెపి ప్రభుత్వం నేరగాళ్లకే కొమ్ముకాస్తుందన్నారు. అత్యాచారాలకు లైంగిక వేధింపులకు పాల్పడేవారిలో బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ లాంటి వారే అగ్రస్థానంలో ఉన్నారన్నారు. మహిళల పై జరుగుతున్న వివిధ రకాల దాడులను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మహిళా హక్కుల కోసం పోరాడుతున్న అతిపెద్ద మహిళా సంఘంగా ఐద్వా క్రియాశీలక పాత్ర పోషిస్తూ మహిళల పట్ల జరుగుతున్న వివిధ సంఘటన పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ మహిళల ను రక్షించుకోవడం కోసం,మరిన్ని హక్కులను సాధించుకోవడం బలమైన ఉద్యమాలను నిర్మించింది అన్నారు. అందులో బాగంగానే అక్టోబర్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి నిర్వహిస్తున్నామని ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడడం కంటే వారి హక్కులను ఏలా కాలరాయాలో బిజెపి ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తుందన్నారు. మహిళలపై గౌరవం ఉంటే మణిపూర్ లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను బిజెపి ఎందుకు అరికట్టడం లేదో ఈ సమాజానికి స్పష్టం చేయాలన్నారు. మహిళపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఐద్వా తలపెట్టిన అక్టోబర్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మహిళలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన కమిటీ ఎన్నిక

**- మండల అధ్యక్షునిగా ఎస్.రఘు**





తుర్కపల్లి, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గయి హరిప్రసాద్ చేతుల మీదుగా తుర్కపల్లి మండల ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన కార్యవర్గ ఉత్తరువులను జారీ చేశారు. మండల అధ్యక్షులు గా సోన్నాయిల రఘు రెండవ సారి ఎన్నికైనారు. అలాగే మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా మైలారం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మోత్కుపల్లి వెంకటేష్ కి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి కట్టుబడిగా పనిచేసి దళితులందరికీ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపేలా మండలంలోని ప్రతి గ్రామంలో దళితవాడలు తిరిగి ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, తుర్కపల్లి మండల కార్యనిర్వాహక అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పవన్, మాజీ సర్పంచ్ నారాయణ, ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోత్ సుధాకర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రాజిరెడ్డి, జాంగిర్ నరేందర్, తరుణ్, నవీన్, సుధాకర్, రాజేందర్, ఎండి జాంగిర్ బేగ్, లక్ష్మణ్, నరేందర్, యూత్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి గా రాజపేటకు చెందిన శ్రీలత ఎంపిక

**- పలువురి అభినందనలు**



రాజాపేట, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): రాజాపేటకు చెందిన ఆకిరెడ్డి రమేష్ సరళ పెద్ద కుమారుడు బాలరాజు భార్య బండారి శ్రీలత వనపర్తి కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ గా నియమిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేశారు. సామాన్య కుటుంబం కు చెందిన శ్రీలత పట్టుదలతో భర్త కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో తన లక్ష్యాన్ని చేరుకొని అనేకమందికి ఆదర్శంగా నిలిచింది. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చును అనే నానుడికి మరొకసారి శ్రీలత నిరూపణ చేసింది. హోటల్ రమేష్ కుటుంబానికి చెందిన శ్రీలత జడ్జ్ గా ఎంపిక కావడం పట్ల రాజాపేట మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు, యువకులు అందరూ శ్రీలతను ప్రత్యేకంగా అభినందించారు. రాజాపేట కే గర్వకారణమని కొనియాడారు.

# శ్రీ రామభక్త భజన మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



భువనగిరి టౌన్, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): పట్టణములోని ఆజాద్ రోడ్ లో శ్రీ రామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారంనాడు కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు . మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. అనంతరం శ్రీరామ భక్త భజన మండలి వారు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని నిర్వహించారు. అన్న ప్రసాదనికి పట్టణములోని ప్రముఖులతో పాటు పిల్లలు, పెద్దలు, భక్తులు,అనే తేడా లేకుండా అధిక సంఖ్యలో పాల్గొని భోజనాలు చేశారు. మండపం వద్ద భక్తులు వచ్చి ఘన నాయకుని దర్శనం చేసుకొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సిద్దుల శివ, వంగరి లక్ష్మీనారాయణ, పోల్కం అశోక్, కాటారం సంతోష్, దొంత లక్ష్మణ్, దొంత నరేష్, వంగరి భాస్కర్, కట్టారం సాయి, వెల్దుర్తి శ్రీనాథ్, వెల్దుర్తి వంశీ, చిక్క భాస్కర్, కొల్లోజు సతీష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బిఎన్ఆర్ ట్రస్ట్



కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్, గ్రామ కారోబార్ నూకం మహేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చర్ల వెంకటరమణ, తధితరులు పాల్గొన్నారు.

యాచారం, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): నందివనపర్తి గ్రామానికి చెందిన పోలోజు నాగేష్ చారీ - లావణ్య కుమార్తె పూర్ణిమ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో తల్లిదండ్రులు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలు పూర్ణిమ గురించి స్థానికుల ద్వారా విషయం తెలుకున్న బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించి వారి కుటుంబానికి వైద్యం కోసం అయ్యే ఖర్చుల నిమిత్తం కొరకు తన వంతుగా ఆర్థికంగా రూ.10,000/- రూపాయలు అందజేసారు. అలాగే వారికి ధైర్యాన్ని ఇచ్చి కుటుంబానికి ఎల్లవేళలా బిఎన్ఆర్ ట్రస్ట్ అండ దండ వుంటుందని తెలియజేశారు. ఈ యొక్క

# గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



దేవరకొండ, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): డిండి అంగడి బజార్ లో ఆర్యవైశ్య సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని 5వ రోజు శుక్రవారం వాసవి యువజన సంఘం వారు గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, ఎంపీటీసీ ఆమనగంటిరాధికా కృష్ణ, వాసవి యువజన సంఘం అధ్యక్షులు జూలూరి మహేష్, నాయకులు బాదమౌని శ్రీనివాస్ గౌడ్, బుషిపాక బాలయ్య, బికుమాండ్ల వినోద్, ఎలకుర్తి మల్లేష్, జూలూరి వెంకటేష్, ఎలకుర్తి జైపాల్, పానుగంటి నరసింహ, కొట్ర మధు, బికుమాండ్ల రంగయ్య, ఆలంపల్లి రాజు, నవీన్, సంతోష్, నగేష్, వేణుగోపాల్, రమేష్, మధు, పరమేష్, చెన్నకేశవులు, విజయ్, రాఘవేందర్, సత్యం, గాదే కుమారస్వామి, జూలూరి పద్మ, ఎలకుర్తి గీత, ఆలంపల్లి సరస్వతి, పానుగంటి శ్రీదేవి, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులున్నారు.. వైద్యులేరీ..?





నల్గొండ :నల్గొండలోని ఆర్టీసీ ఆసుపత్రిలో గత 28 రోజులుగా వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఏడు డిపోల్లో పనిచేస్తున్న ఆర్టీస్మీ, విశ్రాంతి ఉద్యోగులు నిత్యం ఇక్కడికి వస్తుంటారు. కార్మికులకు వైద్య సదుపాయం కల్పించాల్సిన బాధ్యత ఆర్టీస్మీదే అయినా.. వైద్యుడి విషయాన్ని రీజియన్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో అనారోగ్యంతో దూరప్రాంతాల నుంచి వచ్చే ఉద్యోగులు వైద్యుడు లేరని తెలుసుకొని నిరాశతో తిరిగి వెళ్తున్నారు. ఆర్టీస్మీ వైద్యుడిగా పనిచేసిన రాజుకు ఇటీవలే ప్మీహెచ్స్మీలో ప్రభుత్వ వైద్యుడిగా ఉద్యోగం వచ్చింది. దీంతో జనవరి 2వ తేదీన రాజీనామా చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న విద్యుత్ రెవెన్యూ ఆఫీస్

**– ఆపాలని ప్రజలు ఐక్యవేదికకు ఫిర్యాదు**

**– డిఈ తో ఫోన్లో మాట్లాడిన అఖిలపక్ష ఐక్యవేదిక**








వనపర్తి టౌన్, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని అక్రమంగా తరలించడం ఆపండి. ప్రజలకు అందుబాటులో ఉన్న కార్యాలయాన్ని ఊరు బయటకు తరలించడానికి చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నా వనపర్తి అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, ఈరోజు ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఉన్నటువంటి కరెంటు రెవెన్యూ ఆఫీసు అక్రమంగా తరలిస్తున్నారని, అది ఆపమని ప్రజలు ఐక్యవేదికను కోరారు. ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అక్కడికి వెళ్లి ఆఫీసర్లను వివరణ అడిగి డిఈ తొ ఫోన్లో మాట్లాడారు. గోపాల్ పేట రోడ్డులో ఉన్న ఈ ఆఫీసు గతంలో ప్రజలకు దూరంగా ఉండటం వలన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దానితో ప్రజల అభ్యర్థన మేరకు వనపర్తి నడిబొడ్డున ఉన్న ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఏర్పాటు చేశారు. కానీ కొందరి రాజకీయం వలన మళ్లీ ఈ ఆఫీసును గోపాల్ పేట రోడ్డులో ఉన్న హెడ్ ఆఫీస్ దగ్గరికి ఎవరికి తెలియకుండా మార్చ డానికి ఏర్పాట్లు చేస్తున్నందున అక్కడికివెళ్లి పనులు ఆపమని రిక్వెస్ట్ చేశారు. డిఈ తో మాట్లాడుతూ మంత్రి, కలెక్టర్, ప్రజలతో కలిసి అభ్యర్థిస్తామని అంతవరకు తరలింపు ఆపాలని రిక్వెస్ట్ చేయడం జరిగింది. కాబట్టి వెంటనే కలెక్టర్, మంత్రి దీనిపై చర్య తీసుకోవాలని పత్రికా ముఖంగా కోరుతున్నాము.

# మహిళా బిల్లు చారిత్రాత్మకం

**– దేశ చరిత్రలోనే గొప్ప అధ్యాయం**

**– బిల్లుకు నారిశక్తి వందన్ అభినియమ్ అని నామకరణం**



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ చరిత్రలోనే గొప్ప అధ్యాయమని, భారతదేశంలో స్త్రీని లక్ష్మీదేవితో పోల్చుతారు, స్త్రీ అమ్మవారి శక్తి స్వరూపం కాబట్టి కొత్త పార్లమెంటులో మొదటి బిల్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టరు. మోడీ మహిళల పట్ల ఉన్న గౌరవాన్నికి ఈ బిల్లు నిదర్శనం అని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసికల్పన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకవచ్చిన మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు పట్ల వారణాసి కల్పన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారణాసి కల్పన మాట్లాడుతూ చట్ట సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు గాను ప్రతి మహిళ తరుపున నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ చరిత్ర లోనే గొప్ప అధ్యాయం అని అన్నారు. ఈ బిల్లు ద్వారా మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత పెరుగుతుంద న్నారు. రెండు దశాబ్దాలకు పైగా పెండింగ్ లో ఉన్న బిల్లు మోడీ హయాంలో సాధ్యమైందని, ఈ బిల్లుతో మహిళలు కూడా రాజకీయరంగంలో ముందు ఉంటారని మహిళా సాధికారిక సాధ్యమవుతుందని, మహిళా బిల్లు ఆమోదం పొందటం దేశానికి గర్వకరణమని, ఈ బిల్లుకు ఆమోదం తెలిపిన అన్ని పార్టీల మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్మిక నాయకుడు డి.కురుమయ్యకి మాతృవియోగం







వనపర్తి టౌన్, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని 21వ వార్డులో కార్మిక నాయకులు సిపిఎం పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య కి మాతృమూర్తి డి.కురువమ్మ కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నేతలు డి.కురవమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రగాఢ సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులకు సానుభూతి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో దళిత అభివృద్ధి సంఘం నాయకులు డి.రవిప్రసాద్, డి కేశవులు, ఈ.రవికుమార్, బి. ఆంజనేయులు, డి.కృష్ణ, గంధం రవి, డి.విజయబాబు, డి.మహేష్, బి.మోహన్ బాబు మరియు కార్మిక సంఘాల నాయకులు పుట్ట ఆంజనేయులు, జి.రాబర్ట్, జి.బాలరాజు, జి.మదన్, డి.బాలరాజు, ఎన్. రాములు, జి.స్వామి, డి.యాకోబు, గంధం ప్రసాద్, డి.జాను,డి. సామేలు, తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

# కాంగ్రెస్‌తోనే మహిళలకు భద్రత

**– యాచారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మోతేకాని మంజుల ఉపాధ్యక్షురాలిగా నందిని**

**– నియామక ఉత్తర్వులు అందజేసిన ఇబ్రహీంపట్నం టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి**





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీతోనే మహిళలకు భద్రత లభిస్తుందని ఇబ్రహీంపట్నం టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం రోజు యాచారం మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తాటిపర్తి గ్రామానికి చెందిన మోతేకాని మంజుల, ఉపాధ్యక్షురాలుగా తక్కలపల్లి గ్రామానికి చెందిన నందినిలకు టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి నియామక ఉత్తర్వులు అందజేసారు. రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండమోని జయమ్మ జారీ చేసిన ఉత్తర్వులను శుక్రవారం రోజు మధ్యాహ్నం తోర్రుర్లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి నియామక ఉత్తర్వులను వారికి అందజేసారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిరుపేదల సంక్షేమం కోసం పదవి తీసుకున్నవారు పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగడుతు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ మహిళా తల్లులను ఐక్యం చేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే వారికి పదవులు వస్తాయని, కష్టపడి పనిచేసే కార్యకర్తల అందరికీ గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, మండల వైస్ ఎంపీపీ కొడవటికంటి శ్రీనివాస్ రెడ్డి, యాచారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మస్కు నరసింహ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అమృత సాగర్, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుబ్బురు మల్లిక, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌరారం వెంకటరెడ్డి, ఎంపీటీసీ కొర్ర అరవింద్ నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ మోటే శ్రీశైలం, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండురంగారెడ్డి, గడల మాదవి మల్లేష్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోరే జగదీశ్, తాడిపర్తి సర్పంచ్ దుసా రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బినమోని యాదగిరి, ఉపాఅధ్యక్షుడు పాండు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు ప్రభుత్వ చేయూత

**– దివ్యాంగులకు అందరూ ప్రేమను పంచాలి**

**– రూ.4016 ఆసరా ఫించను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**







వనపర్తి టౌన్, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): మంత్రి క్యాంపు కార్యాలయంలో వనపర్తి జిల్లాలోని దివ్యాంగులైన 128 మంది పిల్లలకు వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ తదితర ఉచిత ఉపకరణాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వారికి తల్లితండ్రులు అన్ని విధాలా అండగా ఉండాలి. అన్ని రకాలుగా దివ్యాంగులకు ప్రభుత్వ సహకారంతోపాటు, రూ.4016/- ఆసరా ఫించను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, చదువుకుంటున్న దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలతో ప్రోత్సాహం మరియు విద్యార్థులకు రూ.500 రవాణా భత్యం, అవసరమైన విద్యార్థులకు వారానికి ఒకసారి ఫిజియోథెరపీ, ప్రతి సబ్జెక్టుకు 20మార్కులు వస్తే దివ్యాంగులు ఉత్తీర్ణత, మరియు మానసిక దివ్యాంగులకు 10మార్కులు వస్తే ఉత్తీర్ణత, ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించి దివ్యాంగులకు విద్యా బోధన, దివ్యాంగుల కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు, వారికి మనందరం అభినందనలు తెలపారు. దివ్యాంగులైన పిల్లలకు కాలక్రమంలో మంచిగా అవుతుందన్నా ఆశాభావంతో పనిచేయాలి, ప్రభుత్వం నుండి వచ్చిన ఉపకరణాలు సద్వినియోగం చేసుకోవాలి. ఆడబిడ్డలు వారి కాళ్ల మీద వారు నిలబడాలి. మరియు 270 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు అందించారు. కుట్టుమిషన్లతో జీవనోపాధి పొందాలి, గతం కన్నా కుట్లు, అల్లికల పనులకు ఆదరణ పెరిగింది, అనేకమంది మహిళలు ఈ రంగంలో అద్భుతాలు సృష్టిస్తు న్నారు. ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా చేయూత అందిస్తున్నాం. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు ప్రజలు, పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# ఈనెల 25 నుంచి ఆశ వర్కర్ల సమ్మె



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): ఈనెల 25 నుండి జరిగే ఆశ వర్కర్ల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఎలిమినేడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగయ్య కి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పారితోషికాలను 18 వేలకు పెంచి స్థిర వేతనాన్ని నిర్ణయించాలి. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తా ఉన్న ఇప్పటికి ప్రభుత్వం నుంచి ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి అనేక ట్రైనింగులు ఉండీ రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తు ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు. వీటితోపాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అనేక సేవలు చేస్తున్న ఆశ వర్కర్లకు ఇప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఆశ వర్కర్ల పట్ల కెసిఆర్ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని విమర్శించారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అనేక సార్లు ప్రభుత్వానికి విన్నవించిన దున్నపోతుపై వాన కురిసిన చందంగా టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యేలకు, ఎమ్మార్వోలకు, మెడికల్ ఆఫీసర్లకు సమస్యలు పరిష్కరించాలని విన్నవించిన ఫలితం లేక పోవడంతో సెప్టెంబర్ 11న చలో హైదరాబాద్ కార్యక్రమంలో వేలాది మంది ఆశ వర్కర్లు హెల్త్ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి తమ సమస్యలు పరిష్కరిస్తలేరు కాబట్టే మేము సమ్మెలోకి పోతున్నామని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కనుక గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ప్రజలకు సేవ చేస్తున్న ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సమ్మెలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు సమ్మెను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మరియమ్మ, సునీత, కవిత, భాగ్య, అమృత, జయమ్మ, ఫరీదా బేగం, సబిత, రాణి, అనిత, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# 25వ తేదీ నుంచి ఆశ వర్కర్ల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె

**– మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక,డిప్యూటీ తాసిల్దార్ కి సమ్మె నోటీసులు**

**– పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.బ్రహ్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి ఎస్ చందు నాయక్**





యాచారం, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25వ తేదీ నుంచి నిరవధిక సమ్మె సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండల బ్రహ్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి ఎస్.చందు నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మె నోటీసు యాచారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, డిప్యూటీ తహశీల్దార్ కి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 పెంచి ఫిక్స్ వేతనం నిర్వహించాలని, టిబి స్ఫూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిచకూడదని,టిబి లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, తగ్గించాలని విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పైన సర్కులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 తేదీ వరకు ప్రభుత్వం వెంటనే స్పందించి యూనియన్ నాయకులతో చర్చించి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో 25 నుంచి నిరవధిక సమ్మె నిర్వహించి ప్రభుత్వం దిగేవచ్చే వరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆశ వర్కర్లు ముక్తా బాయ్, శోభారాణి, పద్మ, లలిత, స్వాతి, నాగమణి, లక్ష్మమ్మ, గిరిష జంగమ్మ, మమత, ముక్తాబాయి, బాలమ్మ, సువర్ణ, నరసమ్మ, సుశీల, పద్మ, బుజ్జి, సువర్ణ, యాదమ్మ, గౌస్య, అలివేలు, రమాదేవి, మంజుల, స్వరూప, లలిత, గోవిందమ్మ, బేగం, ప్రమీల, వైదేవి, బాలమని, శోభారాణి, గిరిజ, సువర్ణ, రాణి, యాదమ్మ, సైదమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూముల మాటున అసైన్డ్ అమ్మకాలు!

గజ్వేల్: అసైన్డ్ భూములను ఆక్రమించి అమ్ముకునేందుకు కొందరు దళారీలు కొత్తరకం దందాకు తెరతీశారు. ఆ భూముల పక్కన పట్టా భూములు కొనుగోలు చేసి పత్రాలు చూపుతూ అసైన్డ్‌వి విక్రయిస్తున్నారు. వీటిని క్రయవిక్రయాలు చేప ట్టరాదన్న నిబంధనలున్నాయి. పలు పార్టీలకు చెందిన నేతలు ధనార్జనే ధ్యేయంగా చక్రం తిప్పుతూ విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పేదలకు ఇచ్చిన ఆయా భూములను కాపాడేందుకు దృష్టి సారించాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదు. రూ.కోట్ల విలువ చేసేవి చేతులు మారుతున్నాయి. గజ్వేల్ పట్టణంలోని పాలిటెక్నిక్ సమీపంలోని అసైన్డ్ భూమిని ప్రభుత్వం పలువురికి భవనాల నిర్మాణానికి కేటాయించింది. మరికొంత భూమిని మల్లన్నసాగర్ నిర్వాసితుల ఇళ్ల నిర్మాణాలకు కేటాయించింది. ఇక్కడ బీటీ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు అర ఎకరాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించారు. పక్కనే ఉన్న పట్టా భూమిని విక్రయించారు. దీనిని కలిపేసుకుని దారిగా చూపించారని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ గజం విలువ సుమారు రూ.10 వేలకుపైగా ఉంటుంది. గుట్టుగా సాగిన ఈ దందా లో దాదాపు రూ.2.40 కోట్ల భూమి అన్యాక్రాంతమైనట్లు తెలుస్తోంది. పట్టణ నడిబొడ్డులో రూ.కోట్ల విలువైనది ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకుంటుంటే యంత్రాంగం పట్టించుకోవటం లేదని స్థానికులు వాపోతున్నారు. పట్టణ శివారులో పిడిచేడు రెవెన్యూ పరిధిలోకి వచ్చే గజ్వేల్–అహ్మదీపూర్ రోడ్డు సమీపంలో సైతం ఇదే మాదిరిగా పట్టా భూమిని పరిశ్రమను ఏర్పాటు చేసిన వ్యక్తులు రోడ్డుకు ఆనుకుని ఉన్న అసైన్డ్ స్థలాన్ని కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గజ్వేల్ శివారులోని ధర్మరెడ్డిపల్లి సమీపంలో భూదాన్ భూముల్లో కొందరు వెంచరు కోసం రోడ్డు వేశారు. ప్లాట్లు తయారు చేసి విక్రయిస్తున్నారు. రాష్ట్రంలో ముఖ్యమైన నియోజకవర్గ కేంద్రం కావటంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపట్టడంతో ఇక్కడ భూముల ధరలు అమాంతం పెరిగాయి. స్థిరాస్తి వ్యాపారం ఊపు మీద కొనసాగుతోంది.

# విజేతలైన కొలనుపాక విద్యార్థులు



ఆలేరు, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన అండర్ 17 పాఠశాల క్రీడోత్సవాలలో కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కొక్కోలో ప్రథమ బహుమతిని, వాలీబాల్ లో ద్వితీయ బహుమతిని, కబడ్డీలో ప్రథమ బహుమతి సాధించారు. విజేతలైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ఫిజికల్ డైరెక్టర్ లింగయ్య, పాఠశాల చైర్మన్ రాజబోయిన కొండల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు



ఆలేరు, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): మండలంలోని కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తొలిమెట్టులో భాగంగా విద్యార్థులకు సామర్థ్య పరీక్షలను ఐక్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రామచంద్రయ్య, తొలిమెట్టు వాలంటీర్లు మహారునిస, ఫార్వీన్, ఉపాధ్యాయులు సత్య లక్ష్మి, సైదా, ఖలీల్, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నారీ శక్తివందన్

### – మహిళా రిజర్వేషన్ బిల్లుపై స్పందించిన నీల రవినాయక్ రాత్లావత్



దేవరకొండ, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): ఎన్నో దశాబ్దాలుగా పెండిగ్ లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును మన భారత ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో అమలులోకి రావడం చాలా సంతోషకరమని తెలిపారు. ప్రస్తుతం మన లోక్సభలో 542 మంది సభ్యులు ఉండగా అందులో 82 మాత్రమే మహిళలు ఉండటం అలాగే రాజ్యసభలో 224 సభ్యులు ఉంటే అందులో 33మాత్రమే మహిళలు ఉన్నారని తెలిపారు. బిల్లు కోసం 128 రాజ్యాంగ సవరణ చేసి లోక్ సభ మరియు రాష్ట్రాల అసెంబ్లీ సీట్ లలో 33%శాతం మహిళలకు సీట్లు దక్కుతాయి అని తెలిపారు. అలాగే ఢిల్లీ అసెంబ్లీ కి కూడా ఈ రిజర్వేషన్ వర్తిస్తుంది వీటిలో ఎస్సీ, ఎస్టీ మహిళలు కూడా ఉంటారన్నారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యాన అయోధ్య శ్రీరామ మందిరం నుండి మొదలు పెడితే జమ్మూ కాశ్మీర్ సమస్య వరకు అలాగే త్రిబుల్ తలాక్ నుండి మొదలు పెడితే మహిళా రిజర్వేషన్ బిల్లు వరకు అసాధ్యం అనుకున్న అన్ని బిల్లులను సాధ్యం చేసి మన దేశ గొప్పతనం ప్రపంచానికి దిక్సూచిలా మారబోతుందని తెలిపారు. నారీ శక్తివంధన్ బిల్లును తెచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ కి భారతదేశ మహిళల తరపున అభినందనలు తెలిపారు.

# పూజలు అందుకుంటున్న గణనాథుడు



ఆలేరు, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): గణేష్ నవరాత్రుల సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో యువకులు. కుల సంఘాలు వినాయక మండపాలు ఏర్పాటు చేసి నవరోత్సవాలు నిర్వహిస్తున్నారు. సందర్భంగా కొలనుపాకలో జైన మందిరం సమీపంలో గల వినాయక మండపం వద్ద భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బింగి లలిత, అమృతం అనసూయ, కలమ్మ, ఒగ్గు లక్ష్మీ నరసమ్మ, ఐల అండాలు, మమత, ఒగ్గు సంధ్య, మన్నెమ్మ, అర్చన, చంద్రకళ, దూడల పోచమ్మ, తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

### – ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ హరీష్

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రెవెన్యూ సమస్యలపై వెంటనే సమగ్ర నివేదికలు పంపాలని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. హరీష్ తెలిపారు. వివిధ గ్రామాల భూ సమస్యలపై ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తో కలిసి ఆర్డిఓ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షించారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వివిధ గ్రామాల భూ సమస్యలపై ప్రత్యేకంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ), జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట్ రమణారెడ్డి, వివిధ గ్రామాల సమస్యలు కలెక్టర్ వివరించారు.



ఈ యొక్క కార్యక్రమములో ఎంపీపీ కృపేష్, తహశీల్దార్లు అన్వర్, శ్రీకాంత్ రెడ్డి, రవీంద్ర దత్తు, ప్రసాద్, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, బీఆర్ఎస్ నేతలు జక్కా రామ్ రెడ్డి, చక్రవర్తి గౌడ్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న యాచారంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



యాచారం, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): యాచారం మండల కేంద్రంలో రజక సంఘం మండల నాయకులు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు దశరథ, మండల కమిటీ నాయకులు నరేష్,యాదయ్య, వెంకటేష్, యాదయ్య, బచ్చయ్య, లక్ష్మయ్య, మధుసూదన్, రాజు, అంజయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుంది అని అన్నారుకావున మండల కమిటీ సభ్యులు, అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఐలమ్మ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# శాయంపేటలో ఇంటి గోడ కూలి ముగ్గురు మృతి

### – మృతుల కుటుంబాలను ప్రభుత్వ ఆదుకోవాలని పలువురి విజ్ఞప్తి







శాయంపేట, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లాలో భారీ వర్షానికి ఓ ఇంటి గోడ కూలి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లాలోని శాయంపేట మండల కేంద్రంలో శనివారం ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. శాయంపేటలో గురువారం నుంచి భారీ వర్షం కురుస్తుండడంతో ఓ ఇంటి గోడ బాగా పాతబడిపోయింది. భారీ వర్షానికి తడిపోసిపోయిన గోడ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు శాయంపేట మండల కేంద్రానికి చెందిన పెద్ద సాంబయ్య, లోకపోయిన సారమ్మ, భోగి జోగమ్మగా అధికారులు తెలిపారు.

ఈ సంఘటన గురించి సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని గోడ శిథిలాలను తొలగించి మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అనుకోకుండా జరిగిన ఈ ప్రమాదంతో మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డబుల్ బెడ్‌రూమ్

# దారికి అడ్డంగా ఇనుప కంచె

కాల్వశ్రీరాంపూర్, : మండల కేంద్రంలో 597 సర్వే నెంబర్‌లో గల పాండవుల గుట్టపై ప్రభుత్వం 240 డబుల్ బెడ్‌రూమ్‌లను నిర్మించింది. ఈ డబుల్ బెడ్‌రూమ్‌ల దారికి కాల్వ శ్రీరాంపూర్‌కు చెందిన వారు అడ్డంగా ఇనుపకంచె వేశారు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ అనుపమరావు డబుల్ బెడ్‌రూమ్‌ల దారికి అడ్డంగా వేసిన ఇనుప కంచెను తొలగించారు. పాండవుల గుట్టపై కాల్వ శ్రీరాంపూర్‌కు చెందిన విశ్వబ్రాహ్మణులు డబుల్ బెడ్ రూమ్‌ల పక్కన ఉన్న ప్రభుత్వ స్థలము 20గుంటలను ఆక్రమించి చుట్టూ కంచె వేశారు. పక్కనే డబుల్ బెడ్‌రూమ్‌లోకి వెళ్లేందుకు దారి లేకుండా చుట్టూ ఇనుప కంచె వేశారు. ఈ విషయంపై స్పందించి తహసీ ల్దార్ అనుపమరావు సోమవారం డబుల్ బెడ్‌రూమ్‌లకుదారి లేకుండా వేసిన ఇనుప కంచెను తొలగించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో డబుల్ బెడ్‌రూమ్‌లకు ఆనుకుని దారి లేకుండా వేసిన ఇనుక కంచెను తొలగించినట్టు తెలిపారు. పాండవుల గుట్టపై 597సర్వే నెంబర్‌లో గతంలో ఉన్న రెవెన్యూ అధికారులు అనర్హులకు ఎకరాల కొద్ది పట్టాలు చేశారని, ఈ విషయంపై కలెక్టర్ స్పందించి పాండవుల గుట్టపై ఉన్న ప్రభూత్వ భూమిని కాపాడాలని కాల్వశ్రీరాంపూర్ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు మాట్లాడుతూ గత



30 సంవత్సరాలుగా ఈ స్థలంలో జెండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మాకు ప్రభుత్వ స్థలం చూపి కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలన్నారు. వ్యక్తి గతంగా ఎందరో అనర్హులకు పాండవుల గుట్టపై గతంలో రెవెన్యూ అధికా రులు అక్రమ పట్టాలు చేశారని, మా విశ్వబ్రాహ్మణ కులమునకు కూడా ఈ గుట్టపై భూమి కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# తుదిదశలో ఆధార్ అనుసంధానం

మంచిర్యాల: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు సంబంధించిన ఆధార్‌కార్డు అనుసంధానం ప్రక్రియ జిల్లాలో వేగంగా కొనసాగుతోంది. ఈనెల మొదటివారంలో దీన్ని ప్రారంభించగా ఇప్పుడు తుదిదశకు చేరింది. ఉపాధిహామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో కూలీల ఆధార్ వివరాలను సేకరించి వారి జాబ్‌కార్డులకు అనుసంధానం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 88.34శాతం పూర్తయింది.. ప్రారంభంలో మందకొడిగా సాగి ప్రస్తుతం గాడినపడింది. ఉపాధిహామీ పథకంలో గతంలో ఒకరి పేరు మీద మరొకరు కూలీ పనిచేసి డబ్బులు తీసుకునేవారు. తల్లిదండ్రుల స్థానంలో కొడుకు, కూతురో పనిచేసేవారు. ప్రస్తుతం అలాంటి అక్రమాలకు తావులేకుండా సంస్కరణలు తీసుకొస్తున్నారు. కూలీల ఆధార్ వివరాలను వారి జాబ్‌కార్డులకు అనుసంధానం ప్రక్రియ చేపట్టడంతో పాటు ఈనెల నుంచే ఆన్‌లైన్‌లో కూలీల హాజరు నమోదు చేసి నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్‌లో వివరాలు పొందుపరుస్తున్నారు. తద్వారా పనుల్లో అవకతవకలు జరిగే ఆస్కారముండదు.జిల్లాలో ఆ నెల 30 మధ్యాహ్నం వరకు 88.34 శాతం మంది కూలీలకు సంబంధించిన ఆధార్‌నెంబర్లకు జాబ్‌కార్డులకు అనుసంధానం పూర్తి చేశారు. మిగిలిన 11.66 శాతాన్ని త్వరితగతిన



పూర్తిచేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపడుతున్నారు. జిల్లాలోని హాజీపూర్ మండలంలో అత్యధికంగా ఆధార్ అనుసంధానం 93.93 శాతం పూర్తిచేశారు. భీమారం, లక్షెట్టిపేట, మందమర్రి, కోటపల్లి, చెన్నూరు, కన్నెపల్లి మండలాలు ఆతర్వాత వరుసలో ఉన్నాయి. ఆ మండలాల్లో 90శాతానికి పైగా అనుసంధానం పూర్తయింది.

# ఎమ్మెల్సీ కవితను కలిసి కృతజ్ఞతలు



### – బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి

హైదరాబాద్ (తీన్మార్ న్యూస్): పార్లమెంటులో, మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన పోరాటం ఫలితంగానే 33 శాతం చట్టసభలలో రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఉద్యమం చేపట్టిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్సీ కవితను ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం సోలిపురం అరుణ స్వయంగా 500 పోస్టు కార్డులను ఉద్యమ రూపంలో పంపించడం అభినందనీయమన్నారు.

# దేశ సేవకు జీవితం అంకితం చేసిన ఉద్యమాల ఊపిరి



### – కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతి

భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాతిపిత, గాందేయవాది, తెలంగాణ తొలి పోరాటం యోధుడు, కీర్తిశేషులు కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి నీ బీసీ సంఘాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వివిధ బీసీ కుల సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్, అసలు తెలంగాణ వాదుల ఐక్యవేదిక నాయకులు భువనగిరి శ్రీనివాస్ నేత, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, బాల నర్సయ్య, వడిచెర్ల కృష్ణ యాదవ్, జోగు ఆంజనేయులు, చిక్క వెంకటేశ్వర్లు, నరాల జంగయ్య యాదవ్, అనుముల వెంకటరమణ నేత, ముక్క జాగృత్, రాసాల భాగ్యరాజ్, శివ, సంజీవ బడుగు ఉదయ్, వంశీ యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొత్తజాల లో గ్రామసభ



రాజాపేట, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): కొత్త జాల గ్రామంలో శుక్రవారం సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్ సింగ్ అధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్ తో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు, పాల్గొన్నారు.

# మనస్థాపంతో యువతి ఆత్మహత్య



రాజపేట, సెప్టెంబర్ 22(తీన్మార్ న్యూస్): రాజపేటకు చెందిన ఎర్ర కళ్యాణి ఇలియాస్ డప్పు కళ్యాణి మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. శుక్రవారం ఎస్సై సుధాకర్ రెడ్డి వివరాలు తెలుపుతూ ఈనెల 19న పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# 40 మందికి 69 పనిచేస్తున్నారు..?



వరంగల్, :వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని హెడ్ నర్సుల పనితీరుతో వైద్యాధికారులకు తలపోటు తప్పడం లేదా..? ఎంజీఎం ఆస్పత్రిని గాడిన పెట్టేందుకు స్వయంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు చొరవ చూపుతూ నిధులు, ఉద్యోగుల భర్తీ చేపడుతున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదా..? వైద్య సేవలు మెరుగుపడకపోవడానికి ప్రధాన కారణాల్లో హెడ్ నర్సుల సేవలు అధ్వానంగా ఉండటమేనని వైద్య ఆరోగ్య శాఖకు నివేదిక అందిందా..? అంటే వైద్య వర్గాల నుంచి అవుననే సమాధానమే వస్తోంది. అంతేకాదు ప్రధానంగా ఎంజీఎంలో హెడ్ నర్సులుగా పనిచేస్తున్న కొంతమంది పూర్తిగా విధులను గాలికి వదిలేయడమే కాదు.. పైరవీ కారులుగా, యూనియన్ లీడర్లుగా చెలామణి అవుతూ వైద్యాధికారులను బెదిరింపులకు గురిచేసే స్థాయిలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు పెద్ద దిక్కుగా ఉన్న వెయ్యి పడకల వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో 40 మంది హెడ్ నర్సులు పనిచేయాల్సి ఉండగా లెక్కకు మించి విచిత్రంగా ఇక్కడ 69 మంది పనిచేస్తున్నారు. అయితే హెడ్ నర్సుల సంఖ్య గణనీయంగా ఉన్నా.. వైద్య సేవలను అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషించాల్సిన హెడ్ నర్సులు పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో హెడ్ నర్సుల పనితీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖకు ఓ నివేదిక అందినట్లుగా దిశకు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 1000 పడకల ఎంజీఎం ఆస్పత్రిలో 40 మంది హెడ్ నర్సులు పనిచేయాల్సి ఉండగా.. విచిత్రంగా ఇక్కడ 69 మంది వరకు పనిచేస్తుండటం విశేషం. 69 మంది హెడ్ నర్సుల్లో ఎక్కువ మంది విధులను గాలికి వదిలేసిన వారే ఉన్నట్లుగా వైద్యుల ద్వారా తెలుస్తోంది. ఆస్పత్రిలో నిర్వహించే విధులను టైంపాస్ జాబ్‌గా పరిగణనిస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. వార్డుల్లోకి వెళ్లకుండా కేవలం క్యాబిన్లలోనే కూర్చుంటూ పొద్దుపుచ్చే ముచ్చట్లతో కాలం వెళ్లదీసి ఇంటిదారి పడుతున్నట్లుగా విమర్శలున్నాయి. కొంతమందయితే కనీసం సంబంధిత వార్డుకు డాక్టర్ వచ్చినప్పుడు కూడా అందుబాటులో ఉండరన్న విమర్శలు ఉన్నాయి. ఉన్నా తనకేం సంబంధం లేదన్నట్లుగా పేషంట్ గురించి వివరాలేమీ వారు డాక్టర్‌కు వివరించే పరిస్థితిలో ఉండకపోవడం విశేషం. ఇంత అధ్వానమైన పనితీరుతో మమ్మల్నే బెదిరింపులకు గురిచేయడం తప్పా.. వారు చేస్తున్నది శూన్యమని ఎంజీఎంలో ఓ సీనియర్ వైద్యుడు పేర్కొనడం గమనార్హం. విధుల విషయంలో అనేక కొర్రీలు పెడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. నైట్‌షిఫ్ట్ డ్యూటీలను వద్దని, గ్రౌండ్ ఫ్లోర్‌లోనే తమకు డ్యూటీలు వేయాలని పట్టుబడుతున్న వారు ఉండటం గమనార్హం. వాస్తవానికి మొత్తం మూడు షిఫ్ట్‌ల్లో ఒక్కో ఇన్‌వార్డుకు ఒక్కో హెడ్ నర్సు స్టాఫ్ నర్సులను కో ఆర్డినేషన్ చేసుకుంటూ రోగులకు వైద్య సేవలు అందేలా చూడాల్సి ఉంటుంది. డాక్టర్లు రౌండింగ్ వచ్చినప్పుడు పేషంట్ ఇబ్బందులను దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్‌ను కూడా ఫాలో చేసేలా స్టాఫ్ నర్సులకు సూచనలు చేయాలి. ఫాలోఅప్‌ను కూడా పర్యవేక్షించాల్సి ఉంటుంది. పేషంట్‌తో మృదుస్వభావంతో మాట్లాడుతూ వారిలో మనోధైర్యం కల్పించాలి. అయితే కొంతమంది హెడ్ నర్సులు ఇవేమీ తమ పని కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వార్డుల పక్కన కేటాయించిన క్యాబిన్ల నుంచి కూడా కొంతమంది రావడం లేదన్న ఆరోపణలున్నాయి. స్టాఫ్ నర్సులకే విధుల బాధ్యతలను అప్పగించేస్తూ.. పర్యవేక్షణను గాలికి వదిలేస్తారన్న విమర్శలున్నాయి. ఎంజీఎంలో హెడ్ నర్సుల్లో కొంతమంది మాత్రం చాలా నిబద్ధతతో పనిచేస్తున్నా, మరికొంతమంది విధులపై అత్యంత నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నట్లు విమర్శలున్నాయి. ఇన్‌వార్డులోని పేషంట్లను ఎంతోఅప్యాయంగా పలుకరిస్తూ వారిలో మనోధైర్యం కలిగేలా మంచి మాటలు చెబుతూ ట్రీట్‌మెంట్ చేయాల్సిన హెడ్ నర్సులు రోగులపై దురుసుగా మాట్లాడటం, బాధకలిగించేలా, కించ పరిచేలా భాషను వాడుతున్నట్లుగా ఆస్పత్రి అధికారులకు నిత్యం ఫిర్యాదులు వెళ్తున్నాయి. వైద్యాధికారులు ఇదే విషయంపై సున్నితంగా మందలించినా.. చర్యలకు ఉపక్రమించినా కుల సంఘాలు, యూనియన్ నేతలతో, రాజకీయ పార్టీల నాయకులతో ఫోన్లు చేయించి మరీ వైద్యాధికారులనే బెదిరింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం. సేవకు చిరునామా.. మానవత్వానికి ప్రతీకలా నిలిచే నర్సింగ్ వృత్తిని ఎంచుకున్న వారు ఎంతో నిబద్ధతతో పనిచేయాల్సింది పోయి ఇలా వ్యవహరిస్తుండటం బాధాకరమని ఎంజీఎం వైద్యులు, అధికార వర్గాల నుంచే విమర్శలు వ్యక్తమవుతుండటం గమనార్హం

# పారిశుధ్య పనులపై దృష్టి సారించాలి



ఆదిలాబాద్: గ్రామాల్లో పారిశుధ్యం, పచ్చదనంపై దృష్టి సారించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాదిగూడ మండలంలోని రూప్పాపూర్, మేడిగూడ గ్రామాల్లో పర్యటించారు. నర్సరీని పరిశీలించారు. మొక్కలకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మేడిగూడ పాఠశాలలో మన ఊరు, మన బడి ద్వారా చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఇందులో తహసీల్దార్ అర్క మోతిరాం, ఎంపీడీవో రామేశ్వర్, ఎంపీపీ యోగేశ్వర్, ఎంపీవో కలీం, సర్పంచ్‌లు, కార్యదర్శులు ఉన్నారు. జైనథ్: రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ అన్నారు. శుక్రవారం మండలంలోని నిరాల, లేఖర్‌వాడ, పెండల్‌వాడ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమం లో ఎంపీపీ ఎం.గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుందతివెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ భోజన్న, తహసీల్దార్ రాఘవేందర్‌రావు, ఎంపీడీవో వి.గజానన్‌రావ్, ఎంపీఈవో వెంకట్‌రాజ్, ఏపీవో మేఘమాల, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు. సిరికొండ: పల్లె ప్రగతితో గ్రామాల్లో కొత్త శోభ నెలకొందని డీఆర్‌డీఏ పీడీ కిషన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన ఆయ న సిరికొండ, రిమ్మలోని తెలంగాణ క్రీడాప్రాంగణం స్థలం, పల్లె ప్రకృతివనం, నర్సరీ, దంపింగ్‌యార్డ్, వైకుంఠ?ధామాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి, పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టే ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అందరిని భాగస్వాములను చేయాలన్నారు. ఇందు లో ఎంపీడీవో సురేష్, ఏపీవో శేషారావ్, సర్పంచ్‌లు ఓరుగంటి నర్మదాపెంటన్న, అనిల్ కుమార్, టీఏలు ధన్‌రాజ్, సుభాష్, మోహన్‌సింగ్, తదితరులున్నారు. ఇంద్రవెల్లి: పల్లెప్రగతి కార్యక్రమంలో బాగంగా గ్రామాల్లో పారిశధ్య పనుల ను నిరంతరం చేపట్టాలని డీఎల్పీవో భిక్షపతిగౌడ్ సూచించారు. శుక్రవారం మండలంలోని దోడంద, గట్టెపల్లి గ్రామాల్లో పల్లెప్రగతి కార్యక్రమాలను, పల్లెప్రకృ తి వనాలను, నర్సరీలలో మొక్కలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మొ క్కలు నాటడం, పారిశుధ్య పనులను నిరంతరం చేపట్టాలని సూచించారు. ఆయ న వెంట సర్పంచ్‌లు తుంరం నాగోరావు, కుమ్ర మోహన్‌రావు తదితరులున్నారు. బేల: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న బేల మండలంలోని వరర్ గ్రామంలో ఆదివాసీలతో కలిసి స్టెప్పులు వేశారు. శుక్రవారం పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గుంజాల రమేష్ కళాజాత బృందం పాడిన రెలా రెలా రెలా పాటపై ఎమ్మెల్యే ఆదివాసీలతో కలిసి నృత్యం చేసి అందరిని అలరించారు. వీరితో లైబ్రరీ చైర్మన్ మనోహార్ స్టెప్పులు వేశారు. అనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యే జోగు రామన్నను సన్మానించారు. ఇచ్చోడ రూరల్: పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి పారిశుధ్య పనులను పరిశీలించారు. జామిడి, గేర్జం, ముఖ్ర(బి), దేవుల్‌నాయక్ తండా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీ, సెగ్రిగేషన్, షెడ్‌లను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు. బజార్‌హత్నూర్: మండలంలో హరితాహారం కోసం నిర్వహిస్తున్న నర్సరీల నిర్వహణపై ప్రత్యేకదృష్టి సారించాలని డిప్యూటీ సీఈవో రాథోడ్ రాజేశ్వర్ అన్నా రు. శుక్రవారం మండలంలోని పిప్రి, గిర్నూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న నర్సరీల ను, పల్లెప్రగతి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ హరితాహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ రెడ్డి, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ పాల్గొన్నారు

# పత్తి సాగుతో దిగుబడులు సాధించాలి

హైదరాబాద్ : రైతులు అధిక సాంద్రత పత్తి సాగుతో అధిక దిగుబడులను సాధించాలని ఎంపీపీ ముండే విమలాబాయి, జడ్పీటీసీ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని బంబార గ్రామంలో జాతీయ ఆహారభద్రత మిషన్‌లో భాగంగా రైతులకు కంది విత్తనాలను, మిషన్ సంపూర్ణ పోషణ అభియాన్‌లో భాగంగాతృణధాన్యాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాల సాగుచేసి పోషకాహార లోపాన్ని నివారిం చాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ మిలింద్, సర్పంచు సయ్యద్ అయ్యూబ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ నేతాజీ పాల్గొన్నారు. చిరుధాన్యాలను సాగు చేయాలని జడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో చిరుధాన్యాల పంపిణీని ఎంపీపీ సులోచనతో కలిసి ప్రారంభించారు.




ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, కొర్రలు, ఊదలు వందశాతం రాయి తీపై ప్రభుత్వం అందిస్తోందన్నారు. బెజ్జూరు: మండలంలోని తలాయిలో రైతులకు ఉచితంగాచిరుధాన్యాలు, అలాగే యూరియా పంపిణీ చేశారు. జడ్పీటీసీ పుష్పలత, ఏఈవో శ్రీధర్, సర్పంచ్ చంద్రకళ, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు



లక్షెట్టిపేట : లక్షెట్టిపేట పట్టణం లోని 30 పడకల ఆసుపత్రి అభివృద్ధికి వైద్య విధాన పరిషత్ ద్వారా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్య విధాన పరిషత్ కో ఆర్డినేటర్ డాక్టర్ అరవింద్ పేర్కొ న్నారు. లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఆసుపత్రిలోని వార్డులను, వసతులను పరిశీలించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఇప్పటి వరకు సామాజిక హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)గా ఉన్న ఆసుపత్రిని వైద్య విధా న పరిషత్‌కు మార్చామన్నారు. ప్రస్తుతం 30 పడకల ఆసుపత్రిగా కొనసాగనున్న ఈ ఆసుపత్రికి భవనం మంజూరైందన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. త్వరలో వైద్య విదాన పరిషత్ పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేసి చర్యలు చేపడుతుం దన్నారు. ఇప్పటి నుంచి ఆసుప త్రిలో ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. గతంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు అవకాశం ఉన్నా మంచి ర్యాలలో మెడికల్ కాలేజీ అవుతున్నందున ఆరోగ్య శాఖ మంత్రి ఇక్కడ 30 పడకల ఆసుపత్రికి పరిమితం చేశారని తెలిపారు.


# పక్కా ప్లాన్‌తో గులాబీ అడుగులు




వరంగల్, :జాతీయ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ గ్రౌండ్ వర్క్ పక్కాగా చేసుకుంటున్నారు. ఏ చిన్న సందర్భం వచ్చినా ఆయా రాష్ట్రాల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించేదుకు కోట్ల రూపాయాలను ప్రకటనలకు కుమ్మరిస్తున్నారు. తాజాగా కేంద్రంలో బీజేపీ అవలంబించిన మిడియా ప్రచారాన్ని తామూ వాడుకోవాలని టీఆర్ఎస్ పార్టీ నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. జాతీయ రాజకీయాలపై సీఎం కేసీఆర్ ప్రకటన వెలువడగానే సోషల్ మీడియా సేవలను పెద్ద ఎత్తున వినియోగించేలా గులాబీ పార్టీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో సోషల్ మీడియాను సమర్థవంతగా ఉపయోగించున్న బీజేపీ తాను అధికారంలోకి రావడాన్ని సులభతరం చేసుకుంది. ఇదే బాటలో టీఆర్ఎస్ పయణించబోతోందని అంచనా వేస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో రైతు దీక్ష, తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ సొంత రాష్ట్ర మీడియాతో పాటు ఇతర రాష్ట్రాల మీడియాలో జోరుగా ప్రచార కార్యక్రమం నిర్వహించింది. వివిధ దినపత్రికల్లో ఫ్రంట్ పేజీ యాడ్లు ఇచ్చుకుంది. బీఆర్ఎస్ విషయంలో సోషల్ మీడియాను భారీ స్థాయిలో ఉపయోగించేలా ప్రణాళికలకు కసరత్తు చేస్తోందట. ఇప్పటికే ఃఖీూ పేరుతో సామాజిక మాధ్యమాల్లో కొత్త గ్రూపులు హల్ చల్ చేస్తున్నాయి. పీఎం కేసీఆర్, కేసీఆర్ సైన్యం, బీఆర్ఎస్ సైనికులు, కేసీఆర్ సేన అంటూ రచ్చ రేపుతున్నాయి. ఈ ఎనిమిదేళ్ల పాలనలో కేసీఆర్ ఏం సాధించారో వివరించేలా పోస్టులు గంపగుత్తల వెల్లువెత్తుతున్నాయి. రాబోయే రోజుల్లో ఇదే తరహాలో ప్రచార కార్యక్రమాలు సోషల్ మీడియాను దున్నేసేలా వ్యూహరచన చేస్తున్నారట. మోడీ సర్కార్‌ను టార్గెట్‌గా చేసుకుని అనేక ప్రశ్నలు ఈ గ్రూపుల ద్వారా సంధిస్తున్నారు. భవిష్యత్‌లో ఇలాంటి గ్రూపులను దేశవ్యాప్తంగా రన్ చేసే ఆలోచన టీఆర్ఎస్ పెద్దలకు ఉందట. ఈ పని కోసం కొన్ని ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకున్నారని, మరికొన్ని టీమ్ లను త్వరలో రిక్రూట్ చేసుకుంటానే ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఏ రాష్ట్రంలో ఎలాంటి స్ట్రాటజీతో ముందుకు వెళ్లాలి. ఆ రాష్ట్రాల్లో ముఖ్య నేతలు ఎవరూ అనే జాబితా ఇప్పటికే తయారు చేసుకున్నారని ఈ మేరకు త్వరలో ఆయా రాష్ట్రాల్లో సోషల్ మీడియా గ్రూపులు ఏర్పాటు చేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారట. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వల్ల దేశం ఏం కోల్పోయిందో వివరించేలా వీరి పని తీరు ఉండబోతోందట

# దుమారం రేపుతున్న పంచాయితీ నిధుల లెక్క

నిజామాబాద్, :కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య నిధుల పంచాయతీ తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఉద్దేశపూర్వకంగానే మోడీ సర్కార్ తెలంగాణను ఇబ్బందులకు గురి చేస్తోందని టీఆర్ఎస్ విమర్శిస్తోంది. అయితే టీఆర్ఎస్ సరైన రీతిలో స్పందించకపోవడం వల్ల కేంద్రం వద్ద పెండింగ్ లో రూ.వందల కోట్లు మూలుగుతున్నట్లు తాజాగా వార్తలు రావడం సంచలనం అవుతోంది. ఈ మేరకు రాష్ట్రానికి తాము కోరిన నివేదికను ఇచ్చి మీ డబ్బులను మీరు తీసుకోండని లేఖ రాయడం రాజకీయంగా చర్చనీయాంశం అవుతోంది. ధాన్యం కొనుగోళ్లపై ఆడిట్ నివేదికలు ఇవ్వాలని కేంద్రం కోరుతోంది. ఈ నివేదికలు పంపి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకోవాలని కేంద్రం సూచిస్తోంది. అయినా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నుండి స్పందన రావడం లేదని తెలుస్తోంది. 2014-15 నుండి ఆడిట్ నివేదికలు కేంద్రానికి అందడం లేదట. ఆ నివేదికలు చేరవేయకపోవడంతో కేంద్రం వద్ద రూ.వందల కోట్లు పెండింగ్ లో పడిపోయినట్లు తెలుస్తోంది. ఇకనైనా నివేదికలు పంపాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా మరో లేఖ రాయడంతో అధికారులు ఇప్పుడు ఉరుకులు పరుగులు పెడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రం నుంచి బియ్యం సరఫరా చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర



ప్రభుత్వానికి 90-95 శాతం వరకు నిధులు విడుదల చేస్తుంది. ఆడిట్ నివేదికలు అందాక మిగిలిన మొత్తాన్ని రిలీజ్ చేస్తుంది. ఏటా రెండు సీజన్ల ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయిన తర్వాత ఏడాదిలోగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆడిట్ నివేదికలను కేంద్రానికి పంపాల్సి ఉంటుంది. అయితే రాష్ట్రం ఏర్పడిన ఏడాది 2014-15 వానాకాలపు సీజన్ నుంచి అధికారులు ఈ నివేదికలు పంపకపోవడంతో రూల్స్ ప్రకారం ఎఫ్ సీఐ 5 శాతం నిధులను విడుదల చేయడం లేదట. ఈ ఏడేళ్లుగా ప్రతిఏటా ఐదు శాతం నిధులు కేంద్రం వద్దే ఉండిపోతున్నాయి. ఇదిలా ఉంటే నిధుల సమీకరణ కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇన్నేళ్లుగా ఆడిట్ నిర్వహణకు ఎందుకు ఇంత జాప్యం చేస్తోందనే సందేహాలు హాట్ టాపిక్ గా మారాయి.

# పల్లెల్లో పచ్చదనం పెంపొందించాలి



ఆదిలాబాద్: పల్లెల్లో పచ్చదనం పెంపొందిం చాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోటారి, ఝరి, మోడి గ్రామాల్లో పల్లెప్ర గతి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ పల్లెల్లో పచ్చదనం పెంపొందించి ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు నిర్వహించిన వ్యాసరచన, ఇతర పోటీల్లో విజేత లకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కొత్తగూడ గ్రామాన్ని సందర్శిం చి పారిశుధ్య పనులను పరిశీలించారు. మరోసారి శానిటే షన్ చేపట్టాలని ఆదేశించారు. ఝరి, మోడి గ్రామాల్లో పర్యటించి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం చెత్తసేకరణ, సెగ్రిగేషన్‌షెడ్‌లో జరుగుతున్న ఎరువుల తయారీని పరిశీలించారు. అనంతరం క్రిమిటోరియం, వైకుంఠదామాలను పరిశీలించి పల్లె ప్రగతిలో చేపట్టినపనులను పరిశీలించారు. కార్యక్ర మంలో ఎంపీపీమోతీరాం,జడ్పీటీసీ ధ్రుపతా బాయి, ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు. వృద్ధులను వేధిస్తే చర్యలుఆసిఫాబాద్: వృద్ధులను వేధిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌రాహుల్‌రాజ్ అన్నారు.

# పల్లె ప్రగతితో గ్రామాలకు కొత్త శోభ

బోయినపల్లి, : పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు కొత్త శోభ సంతరించుకుంటున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే రవిశంకర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. గ్రామంలోని పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం గ్రామానికి చెందిన ఓ రైతు మృతిచెందగా బాధిత కటుంబానికి రూ.5 లక్షల రైతుబీమా చెక్కును అందించారు. ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, వైఎస్ ఎంపీపీ కొనకటి నాగయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, సర్పంచ్‌గుంటి లతాశ్రీ శంకర్, ఎంపీటీసీ స్థంబ బుచ్చమల్మ లక్ష్మీరాజం, సెస్ డైరెక్టర్ మేడుదుల మల్లేశం, ఎఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ చిక్కాల సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఐదో విడత పల్లె ప్రగతిలో భాగంగా మండలంలోని తుర్కపల్లె గ్రామంలో శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని స్థానిక హనుమాన్ ఆలయం వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. సర్పంచ్ కాశోల్ల



పద్మ దుర్గాప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. కోనరావుపేట : కోనరావుపేట మండలంలో పల్లె ప్రగతి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో అధికారులు వాడవాడనా తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిశుభ్రం చేస్తున్నారు. నేటితో పల్లె ప్రగతి కార్యక్రమం ముగియడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు పనుల్లో నిమగ్నమయ్యారు.

# పిల్లలను కట్టడి చేయాల్సిన బాధ్యత మనపై ఉంది



జమ్మికుంట, పిల్లలను కట్టడి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో దంపింగ్ యార్డు, క్రీడా మైదానం, మోత్కులగూడెంలో స్మశాన వాటిక, నాయిని చెరువు దగ్గర క్రీడా మైదానం, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి. జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయతో కలిసి ప్రారంభించారు. పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్‌లో బాలికపై అత్యాచార ఘటన బాధాకరం అన్నారు. సెల్‌ఫోన్లలో చూడ కూడని వీడియోలు, దృశ్యాలు చూస్తున్నారని, పిల్లల భవిష్యత్తు అంతా మన చేతుల్లో ఉందని తెలిపారు. మన పిల్లల బాధ్యత మనపై ఉందన్నారు. బండి సంజయ్, ఈటల రాజేందర్‌లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి కోసం అప్పులు చేస్తే

విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజలు కొన్న ప్రతి వస్తువు మీద నుండి వచ్చే పన్నుల ద్వారా రాష్ట్ర ఆదాయం ఏర్పడుతుందన్నారు. పింఛన్లు, అధికారుల జీతాలు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలు ఇలా అన్ని రాష్ట్ర ప్రభుత్వ సంపద నుంచి ఇవ్వాల్సి వస్తుందన్నారు. ప్రతి పైసకు పక్కా లెక్క ఉంటుందని, ఇష్టం వచ్చినట్లు చేయరాదని తెలిపారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలోముందుకు తీసుకు వెళ్తున్న గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు.

# అవకాడో పండు.. ఔషధాలు మెండు

సంగారెడ్డి :పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వైద్యులు నిత్యం వీటిని తీసుకోవాలని సూచిస్తుంటారు. వీటిలో అత్యధికంగా మాంసకృత్తులు ఉంటాయి. అనారోగ్య సమస్యల పరిష్కారానికి అవకాడో పండును ఎక్కువగా సిఫారసు చేస్తుంటారు. దీన్ని బట్టర్ ఫ్రూట్‌గా పిలుస్తుంటారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఈ పంట విస్తీర్ణం అంతగా లేకపోవడంతో ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో కొండాలక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం అవకాడో సాగు విస్తీర్ణం పెంపుపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా సంగారెడ్డిలోని ఫల పరిశోధనా స్థానం (ఎఫ్ఆర్ఎస్)లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎఫ్ఆర్ఎస్‌లో అవకాడో తోటల పెంపకంపై ఔత్సాహిక రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నీరజ ప్రభాకర్, రిజిస్ట్రార్ భగవాన్, ఎఫ్ఆర్ ప్రధాన శాస్త్రవేత్త రాజ్‌కుమార్‌తో పాటు ఐఐహెచ్ఆర్ బెంగళూరు ప్రధాన శాస్త్రవేత్త డా.కరుణాకరన్ దీని సాగుతో ఉండే లాభాలను వివరించారు. తమిళనాడులో సత్ఫలితాలు సాధిస్తున్న రైతు తిరు టీవీఎస్ఎన్ వీర అరసు పాల్గొని తన అనుభవాలను పంచుకుని సందేహాలు నివృత్తి చేశారు. సదస్సు అనంతరం కొండాపూర్ మండలం అలియాబాద్‌కు చెందిన డా.శ్రీనివాస్‌కు సంబంధించిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అవకాడో సాగుపై ఇప్పటికే ఎఫ్ఆర్ఎస్‌లో ప్రయోగాత్మక సాగుకు శ్రీకారం చుట్టారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో సాగు అధికంగా ఉండటంతో అక్కడి నుంచి మొక్కలను తెప్పించారు. తమిళనాడుకు చెందిన టీకేడీ-1, హెచ్ఎస్ఎస్, హెఈఎల్ఈఎన్,



కర్ణాటకకు చెందిన అర్క సుప్రీమ్, 13-1 రకాలను ఎఫ్ఆర్ఎస్‌లో సాగు చేస్తున్నారు. ఇందుకు 1000 చదరపు మీటర్ల స్థలాన్ని ప్రత్యేక బ్లాక్‌గా ఏర్పాటుచేశారు. ఫలితాల ఆధారంగా ఇక్కడి రైతులకు మంచి రకాలను సిఫారసు చేయనున్నారు. అవకాడోలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మార్కెట్‌లో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది. ఇతర దేశాల నుంచి దిగుమతులు చేసుకోవాల్సి వస్తోంది. తమిళనాడు, కర్ణాటక, కేరళలలో ఇప్పటికే ఎంతోమంది పండిస్తున్నారు. తెలంగాణలోనూ విస్తరించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ఇది కొత్త పంటేమీ కాదు. 100 ఏళ్ల కిందటే మన దేశంలోకి ప్రవేశించింది. ప్రతి ఏటా రూ.వెయ్యి కోట్ల విలువైన అవకాడో పండ్లను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. సింగిల్ విండో గ్రాఫ్టింగ్ చేస్తే అధిక లాభాలు వస్తాయి.

# తుది దశకు.. బహుళ వాణిజ్య సముదాయం



జహీరాబాద: నిమ్జ్ (జాతీయ ఉత్పాదక పెట్టుబడి మండలి).. ఆటో మొబైల్ పారిశ్రామిక వాడలు.. ఈవీ పార్కు.. పవన, సౌర విద్యుత్తు కేంద్రాలతో ప్రగతి పరుగులు తీస్తున్న జహీరాబాద్‌లో రైల్వేశాఖ నిర్మిస్తున్న వాణిజ్య సముదాయంతో మరో గుర్తింపు సొంతం చేసుకోనుంది. దక్షిణమధ్య రైల్వే-ప్రైవేటు భాగస్వామ్యంతో పట్టణంలోని రైల్వేస్టేషన్ పరిసరాల్లో బహుళ వాణిజ్య సముదాయం నిర్మాణం తుది దశకు చేరుకుంది. వేగంగా విస్తరిస్తున్న పట్టణంలో హైస్ట్రీట్ పేరిట రూ.20 కోట్లతో దీనిని నిర్మిస్తున్నారు. తెలంగాణ-కర్ణాటక సరిహద్దు అంతర్రాష్ట్ర పట్టణం జహీరాబాద్ మీదుగా నిజాం పాలకుల కాలంలో వికారాబాద్-పర్లీ వైజనాథ్ రైలు మార్గం నిర్మితమైంది. పారిశ్రామిక వాడలు సహా వాణిజ్య పంటల సాగుతో జాతీయ స్థాయిలో ఎగుమతులు, దిగుమతులు నిర్వహించే పట్టణంలో దేశంలో అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ నివాసం ఉంటారు. దశాబ్ద కాలానికి..: అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లోని రైల్వేస్టేషన్‌లో బహుళ వాణిజ్య సముదాయాలు నిర్మించాలని దశాబ్దం క్రితం ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌లో ప్రభుత్వం జహీరాబాద్ స్టేషన్‌ను ఈ జాబితాలో చేర్చింది. స్టేషన్ పరిసరాల్లో మల్టీ ఫంక్షనల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సువిశాల స్థలం అందుబాటులో ఉండటంతో వాణిజ్య సముదాయం మంజూరు చేశారు. ఐదేళ్ల క్రితం అనుమతులు, అధికారిక ఉత్తర్వులు వెలువడంతో రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ- భారత్ (విజన్ జహీరాబాద్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్) రైల్వే, ప్రైవేటు భాగ స్వామ్యంతో నిర్మాణ పనులు చేపట్టారు. గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మొదటి, రెండో అంతస్తు నిర్మించిన సముదాయంలో 50 చొప్పున 150 దుకాణాలు అందుబాటులోకి రానున్నాయి. నాలుగేళ్ల క్రితం పనులు ప్రారంభించినప్పటికి ఆగుతూ సాగుతూ జరిగిన నిర్మాణ పనులు ఎట్టకేలకు తుది దశకు చేరుకున్నాయి. వాణిజ్య సముదాయం నిర్వహణ బాధ్యతను 40 ఏళ్ల పాటు నిర్మాణ సంస్థకు అప్పగించారు. నిర్మాణ సంస్థ అద్దె, లీజు ప్రాతిపదికన ముందుకు వచ్చే వ్యాపారులకు స్థలం కేటాయింపు చేపట్టనున్నారు. ఇందులో వస్త్ర, వాణిజ్య, వ్యాపార దుకాణాలు సహా బంగారు నగల దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్లు, కార్యాలయాలు, ఔత్సాహికులు ముందుకు వస్తే మల్టిప్లెక్స్‌ల నిర్మాణానికి స్థలాన్ని కేటాయిస్తామని నిర్మాణదారులు చెబుతున్నారు. పార్కింగ్ ఇక్కట్లు లేకుండా భారీ స్థాయిలో సెల్లార్ నిర్మాణం చేపట్టారు. వినియోగదారులు సేద తీరేందుకు ఉద్యానవనం పనులు పూర్తి చేశారు. వాణిజ్య సముదాయం అందుబాటులోకి వస్తే జహీరాబాద్ వాసులకు కొత్త అనుభూతి మిగలనుంది.

## విద్యుత్తు కోతలతో అన్నదాతల కంటతడి

# నీరందక ఎండుతున్న పైర్లు

ఖమ్మం: విద్యుత్తు కోతలతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తుందని రైతులు ఆనందంతో యాసంగిలో వరి సాగుకు మొగ్గుచూపారు. నాట్ల ప్రక్రియ పూర్తయ్యిందో.. లేదో విద్యుత్తు కోతలు ప్రారంభమయ్యాయి. పక్షం రోజులుగా సరిపడా నీరందక పైర్లు బీటలు వారుతున్నాయి. కళ్లెదుటే పైర్లు ఎండిపోతుండటంతో అన్నదాతలు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఖమ్మం జిల్లాలో 1.06లక్షలు, భద్రాద్రి కొత్తగూడెంలో 47,978 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఉభయ జిల్లాల్లో సాయంత్రం 5గంటల సమయంలో 606 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఏర్పడింది. గతేడాది ఇదే సమయానికి 468మెగావాట్లు మాత్రమే ఉంది. అసాధారణంగా డిమాండ్ పెరగడంతో ఉపకేంద్రాలపై ఒత్తిడి పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వరి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయలు, పామాయిల్, పప్పుదినుసులు, పండ్లతోటలు సాగవుతున్నాయి. చెరువులు, కాల్వల కింద మినహా మిగిలిన ప్రాంతాల్లో వ్యవసాయ మోటార్ల వినియోగంతో విద్యుత్తు డిమాండ్ భారీగా పెరుగుతోంది. ఉమ్మడిగా నీటిని వినియోగించుకునే బావి పరిధిలో ఎకరం విస్తీర్ణంలో వరి సాగుచేశాం. మరో అర ఎకరంలో కూరగాయలు పండిస్తున్నాం. విద్యుత్తు కోతల నేపథ్యంలో సరిపడా నీరందక వరిపైరు నిలువునా



ఎండిపోతోంది. మరో నాలుగైదు రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే.. ఆతర్వాత నీరందించినా పంట చేతికందదు. ఎకరం పొలం దున్నడానికి రూ.6,500, నాటు వేసేందుకు రూ.4వేలు, ఎరువుల ఖర్చు రూ.2వేలు వెరసి ఇప్పటివరకు రూ.12,500 వెచ్చించాం. పది రోజులుగా అధికారులు సమయపాలన పాటించకుండా ఇష్టమొచ్చినట్లు విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం రెండెకరాల్లో మిర్చి, మరో రెండెకరాల్లో పెసర పంట పండిస్తున్నాను. గంటకు మించి విద్యుత్తు సరఫరా కాకపోవటంతో తడిచిన సాళ్లే తడుస్తున్నాయి. కనీసం నాలుగు గంటల పాటు వరుసగా విద్యుత్తు సరఫరా చేయాలి.

# క్రీడా ప్రాంగణం.. ఏర్పాటుకు గ్రహణం




కమాన్‌పూర్: గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఆటలపై ఆసక్తి, ప్రతిభ ఉన్నా ప్రదర్శించే వేదికలు కరవయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినా స్థలం కొరత, వివాదాలతో నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. పోలీసు ఉద్యోగాల కోసం పరుగు, వ్యాయామం, ఇతర సందర్భాల్లో సరైన వేదికలు లేక రహదారులు, పంట పొలాలు, వాగుల తీర ప్రాంతాల్లో యువత ఇబ్బందులు పడ్డారు. ముత్తారం మండలంలో 14 పంచాయతీలుండగా దర్యాపూర్, మచ్చుపేట, మైదంబండ, ఓడేడ్‌లలో మాత్రమే క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. మిగిలిన పది గ్రామాల్లో స్థలం కొరత, ప్రభుత్వ భూమి ఉన్న చోట వివాదా ల కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. అడవిశ్రీరాంపూర్, సీతంపేట, ముత్తారం, పారుపల్లి, ఖమ్మంపల్లిలో స్థలం విషయంలో వివాదాలు, ఇతర కారణాలతో పనులు జరగడం లేదు. హరిపురం, ఇప్పలపల్లి, కేశనపల్లి, లక్కారం, పోతారం గ్రామాల్లో ప్రభుత్వ స్థలం సమస్యగా మారింది. దీంతో క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో జాప్యం జరుగు తోంది. ప్రజాప్రతినిధులు, సర్పంచులు ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించి, స్థలాన్ని గుర్తిస్తే యువతకు ప్రయోజనం చేకూరుతుంది. మండలంలో నిర్మించిన నాలుగు క్రీడా ప్రాంగణాలు ఆటలు ఆడేందుకు సక్రమంగా లేవు. ఓడేడ్‌లో క్రీడా ప్రాంగణం మానేరు సమీపంలోని గుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఇక్కడికి వెళ్లడం, ఆడటం కష్టమే. మచ్చుపేటలో స్థలం లేక చెరువు సమీపంలో నిర్మించారు. ఇక్కడ సరిపడా స్థలం లేదు.వర్షాకాలంలో ఇబ్బందులు పడాల్సిందే. దర్యాపూర్‌లో ప్రాంగణంలో పిచ్చిమొక్కలు, బండరాళ్లతో నిండి ఉంది.

ఇక్కడ క్రీడలు ఆడేందుకు అనుకూలంగా లేదు. క్రీడా ప్రాంగణాలను ఉపాధిహామీ పథకంలో రూ.4.19 లక్షల నిధులతో చేపడుతున్నారు. ఇందులో బోర్డు ఏర్పాటు, గ్రావెల్ వేయడం, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో కోర్టులు, సంబంధిం చిన నెట్, పోళ్లు, వ్యాయామం కోసం సింగిల్, డబుల్ బార్ ఏర్పాటు చేస్తారు. ఇందులో కూలీ వేతనం రూ.2.18 లక్షలు, మెటీరియల్ ఖర్చులు రూ.1.85 లక్షలు కేటాయించారు. మండలంలో చేపట్టిన నాలుగు క్రీడా ప్రాంగణాలకు రూ.45 వేల చొప్పున చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ప్రాంగణాల నిర్మాణానికి నిధులు సక్రమంగా రావడం లేదని సర్పంచులు చెబుతున్నారు.

# నిరుద్యోగ యువతకు టాస్క్ చేయూత

కరీంనగర్: డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఇతర ఉన్నత కోర్సులు అభ్యసించిన తర్వాత ప్రతి ఒక్కరి లక్ష్యం కొలువు. ప్రభుత్వ ఉద్యోగాల్లో అందరికీ అవకాశం ఉండకపోవడంలో చాలామంది ప్రైవేటు ఉద్యోగాలు, సాఫ్ట్‌వేర్ రంగాల వైపు దృష్టి సారిస్తున్నారు. ఈ కొలువు రావాలన్నా నైపుణ్యం, విషయ పరిజ్ఞానం, సృజనాత్మకత, ఆంగ్లభాషపై పట్టు అవసరం. ఉమ్మడి జిల్లా నుంచి ఏటా వేల సంఖ్యలో ఇంజినీరింగ్, డిగ్రీ పట్టాలు తీసుకుంటున్నారు. ఉద్యోగ సాధనలో సరైన నైపుణ్యాలు లేక వెనుకబడుతున్నారు. అలాంటి వారికి టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్) చేయూతనిస్తోంది. కరీంనగర్‌లోని ప్రాంతీయ శిక్షణ కేంద్రం (ఐటీటవర్)లో సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్ రంగాల్లో ఉచిత శిక్షణ అండగా ఉంటుంది. డిగ్రీ, ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ చదివిన వారు సాఫ్ట్‌వేర్ రంగం వైపు అడుగులు వేయాలనుకునే వారికి కరీంనగర్‌లోని ఉజ్వల పార్క్ సమీపంలోఐటీటవర్‌లో టాస్క్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఉంటుంది. అభ్యర్థులు ఎంచుకున్న రంగాల వారీగా జాబితా తయారు చేస్తారు. తర్వాత బ్యాచ్‌ల వారీగా అభ్యర్థుల చరవాణికి సందేశం వస్తుంది. టాస్క్ పలు కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. దరఖాస్తు, శిక్షణ, కంపెనీల్లో ఉన్న ఉద్యోగావకాశాలు ఎలాంటి అర్హతలు కావాలో పూర్తి వివరాలు కూడా సంబంధిత వెబ్‌సైట్లో లభిస్తాయి. ప్రస్తుతం కళాశాలల్లో చదువుతున్న వారికి ఇందులో అవకాశం ఉండదు. టాస్క్ ఆధ్వర్యంలో ఆయా కళాశాలల వారీగా విద్యార్థుల పేర్లు నమోదు చేసుకుంటే అక్కడే శిక్షణ ఇస్తారు. బీటెక్ విద్యార్థుల ప్రాజెక్టు సంబంధించి సాయంత్రం వేళల్లో సలహాలుఇస్తున్నారు. ఇది సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న వారికి ఎంతో ఉపయోగపడుతుంది. కరీంనగర్ ఐటీ టవర్‌లో ఏర్పాటు చేసిన టాస్క్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం ప్రత్యేకమైంది. రెండు తరగతి గదులు,



కంప్యూటర్ ల్యాబ్‌లు, సమావేశ మందిరం ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తీర్చిదిద్దారు. ప్రతి బ్యాచ్‌కు 50 మంది చొప్పున ఇప్పటి వరకు 700 మందికి పైగా ఇక్కడ శిక్షణ తీసుకున్నారు. ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారు. ఫిబ్రవరి నుంచి కొత్త బ్యాచ్‌లు మొదలయ్యాయి. హైదరాబాద్‌లాంటి నగరాల్లో ఉండే వారికి అనేక కోచింగ్ సెంటర్లు ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉండి చదువుకునే వారికి అలాంటి సౌకర్యం ఉండదు. పట్టణాలకు వెళ్లడం అంటే ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇలాంటి పరిస్థితుల్లో నైపుణ్యాలు లేక చాలామంది కొలువులకు దూరమవుతున్నారు. గ్రామీణ యువతకు టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణ వరంగా మారింది. జావా, ఇతర ప్రోగ్రామింగ్ కోర్సులను హైదరాబాద్‌లాంటి ప్రాంతాల్లో నేర్చుకుంటే లక్షలు వెచ్చించాల్సి ఉంటుంది. అవే కోర్సులకు ఇక్కడ ఉచితంగా నేర్పిస్తున్నారు. ఇక్కడ తర్ఫీదు పొందిన అనేక మంది వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు సాధించారు.


# అక్రమాల జోరు.. పేర్లు తారుమారు




ఆదిలాబాద్:పట్టా భూములతోపాటు ప్రభుత్వ, అసైన్డ్, లావుణి భూముల క్రయవిక్రయాల్లో కొంతమంది అధికారులు కాసులకు కక్కుర్తిపడి దళారులతో చేతులు కలపడం అర్హులైన లబ్ధిదారులకు ఇబ్బందులను తెచ్చిపెడుతోంది. ఆదిలాబాద్, మావల, బట్టిసావర్గాం, రాంనగర్, బెల్లూరి, భీంసరి శివారుతోపాటు తలమడుగు, బజార్‌హత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లో బినామీ పత్రాలతో భూములను రిజిస్ట్రేషన్ల చేసే దందా హద్దు మీరుతోంది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల లెక్కతీయడంలో ఉన్నతాధికారులు చొరవ చూపడం లేదు. ఆదిలాబాద్ మున్సిపాల్టీ పరిధిలోనే రూ.కోట్ల విలువ చేసే 52 లీజు స్థలాలుంటే, మావల, బట్టిసావర్గాం, కేఆర్కేకాలనీని ఆనుకొని వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉండేది. ఇప్పుడు వాటి లెక్కలపై సమగ్రత కొరవడింది. స్థిరాస్తి వ్యాపారుల భూకబ్జాల దందా శాంతిభద్రతలకు సైతం విఘాతం కలిగిస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు చొరవచూపితే తప్ప అక్రమాలు ఆగేలా లేవు. ఆదిలాబాద్‌లో కొత్త తరహా సంస్కృతి పురుడు పోసుకుంటోంది. సిండికేట్‌గా మారిన కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు తమకు అడ్డొచ్చిన వారిని భయభ్రాంతులకు గురి చేయడం కోసం ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకుంటున్నారు. గతంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఓ స్థిరాస్తి వ్యాపారిని హత్యచేయడం, ప్రస్తుతం మావల పరిధిలో ఉండే ఓ కౌన్సిలర్ రౌడీ ముఠాతో ఓ వ్యక్తిని కిడ్నాప్ చేయడం, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపైనే చేయిచేసుకోవడం అప్పట్లో సంచలనాలకు దారితీశాయి. అప్రమత్తమైన అప్పటి ఎస్పీ ఆ కౌన్సిలర్ సహా స్థిరాస్తి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో తిరిగి ప్రశాంతత నెలకొంది. తాజాగా మళ్లీ అలాంటి దందానే తెరపైకి రావడం కలకలం సృష్టిస్తోంది. స్థిరాస్తి వ్యాపారులకు రాజకీయ నాయకుల తోడ్పాటు ఉండటంతో దాడుల ఘటనలు పోలీసు రికార్డులకు ఎక్కడం లేదు. మావల, బట్టిసావర్గాం, నేరడిగొండ, ఇచ్చోడ ప్రాంతాల్లో జరుగుతున్న ఈ దందా జోరుగా సాగుతోంది. ఇటీవల 346 ప్రభుత్వ సర్వే నెంబరులో జరిగిన దాడి ఇలాంటి కోవకు చెందినదే.

# చిన్నారుల కోసం.. బడి గ్రంథాలయం

దండేపల్లి :ఇది దండేపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం. ఇప్పటి వరకు ఎక్కువగా ఉన్నత పాఠశాలల్లో గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం అందించే పుస్తకాలతో పాటు ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులకు 'బ్రెడ్' సంస్థ పలు పుస్తకాలతో పాటు బీరువాలు అందజేసింది. ప్రస్తుతం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం వల్ల చిన్నారులకు ప్రయోజనం చేకూరనుంది. ప్రాథమిక స్థాయి నుంచే పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు ప్రాథమిక పాఠశాలల్లో గ్రంథాలయాలు (రీడింగ్ కార్నర్స్) ఏర్పాటు చేయనున్నారు. ప్రాథమిక స్థాయిలో అభ్యసన ప్రక్రియలు పెంపొం దించేందుకు ప్రభుత్వం ఇప్పటికే 'తొలిమెట్టు' కార్యక్రమంలో భాగంగా కృత్యాధార బోధన సాగుతోంది. దీంతో పాటు మన ఊరు-మన బడి కింద పాఠశాలల్లో తరగతి గదులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక గ్రంథాలయాలు ఏర్పాటు చేయనున్నారు. గ్రంథాలయాల నిర్వహణపై ఇప్పటికే ప్రతీ జిల్లా నుంచి ఒక జిల్లా స్థాయి సెక్టోరియల్ అధికారి, ఇద్దరు ఉపాధ్యాయులకు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చారు. రోజు ఒక గంట పాటు ప్రత్యేకంగా పుస్తక పఠనంపై కార్యాచరణ రూపొందించనున్నారు. మన ఊరు -



మన బడి కింద ఎంపికైన పాఠశాలల్లో ప్రస్తుతం వీటిని ఏర్పాటు చేస్తుండగా తర్వాత మిగతా బడుల్లో వీటిని అందుబాటులోకి తేనున్నారు. ప్రతీ గ్రంథాలయంలో ఆకట్టుకునే బొమ్మలు, కథలతో కూడిన 240 పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నారు. బాలసాహిత్యం, పఠనాసక్తిని పెంపొందించే ఈ పుస్తకాలను రోజూ ఉపాధ్యాయులు చదివిస్తారు. వీటి నిర్వహణకు పాఠశాలలో ప్రత్యేక రిజిష్టరు నిర్వహిస్తారు. నేషనల్ బుక్‌ట్రస్టు ద్వారా 120 పుస్తకాలు, స్వచ్ఛంద సంస్థ రూం టు రీడ్ నుంచి మరో 120 పుస్తకాలు పాఠశాలలకు అందజేయనున్నారు.

# పడకేసిన పప్పు యంత్రాలు..!



ఆసిఫాబాద్ :మహిళా సంఘాలను వ్యాపార పరంగా ప్రోత్సహించి ఆర్థికంగా అభివృద్ధి బాట పట్టించాలనే లక్ష్యంతో గతంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో రెండు మండలాల్లో మినీ పప్పు మిల్లులు ఏర్పాటు చేశారు. అధికారుల చొరవతో ప్రారంభంలో రెండేళ్లపాటు సాఫీగా సాగిన వ్యాపారం.. పర్యవేక్షణ కొరవడి తర్వాత పడకేసింది. దీంతో రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన యంత్రాలు తుప్పుపట్టి పనికిరాకుండా మారాయి. పాతవాటి నిర్వహణను మరిచిన అధికారులు మళ్లీ కొత్తగా జైనూర్‌లో యంత్రం కొనుగోలుచేసి మిల్లు ఏర్పాటుచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో పాతవాటి నిర్వహణపైనా అధికారులు దృష్టి సారిస్తే బాగుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో పత్తి, వరి తరువాత ఎక్కువగా సాగయ్యేది కంది పంట. గ్రామీణ ప్రాంత గిరిజన రైతులకు ప్రయోజనం కల్పించడంతో పాటు కందిపప్పు ఉత్పత్తి చేసేలా 2017లో వనబంధు కల్యాణయోజన కింద ఐటీడీఏ ఆధ్వర్యంలో వాంకిడి, తిర్యాణి మండలాల్లో ఒక్కో యంత్రానికి రూ.7.80 లక్షల చొప్పున వెచ్చించి రెండుచోట్ల మినీ దాల్ మిల్లులను ఏర్పాటు చేశారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సభ్యులు కందులు కొనుగోలు చేసి పప్పు తయారు చేసేవారు. అప్పటి ఐటీడీఏ పీఓ కర్ణన్ ప్రత్యేక చొరవతో గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని గురుకులాలు, వసతి గృహాలకు ఈ పప్పును సరఫరా చేసేవారు. విపణిలోనూ విక్రయించేవారు. వాంకిడిలో 2017లో కందులు కొని పప్పుగా మలిచి విక్రయించడంతో ఖర్చులు పోనూ రూ.రెండు లక్షల ఆదాయం వచ్చింది. 2018లో 118 క్వింటాళ్ల కందులు కొని పప్పుగా మార్చి గురుకులాలకు సరఫరా చేసినా.. బకాయిలు రాక నష్టాలతో మూతపడింది. తిర్యాణిలోనూ 2018, 2019లలో కందులు కొనుగోలు చేసి పప్పుగా మార్చి విక్రయించడంతో రూ.2.50 లక్షల వరకు ఆదాయం వచ్చింది. కొన్ని గురుకులాల వార్డెన్లు ఈ పప్పు ఉడకడంలేదంటూ తీసుకోవడం మానేశారు. బయట గుత్తేదారు నుంచి పప్పు సరఫరా అయితే తృణమో ఫలమో వారికి దక్కేది. కానీ మహిళ సంఘాల నుంచి సరఫరా అయితే తమకేమి లాభం? అన్న ఉద్దేశంతో పప్పు తీసుకోవడం మానేశారన్న విమర్శలు అప్పట్లో వినిపించాయి. సుమారు 1.70- 1.80 లక్షల క్వింటాళ్ల కంది దిగుబడి రావొచ్చని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. క్వింటా ప్రభుత్వ మద్దతు ధర రూ.6600 ఉంది. విపణిలో నాణ్యతను బట్టి క్వింటా రూ.6600 నుంచి 6800 వరకు కొనుగోలు చేస్తున్నారు. జైనూర్‌లో ఆరు నెలల క్రితం రూ.10 లక్షల ఐడీడీఏ నిధులతో మినీ దాల్ మిల్లు యంత్రాలు కొని బిగించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**